ఆంధ్రపత్రిక చందా వివరం

దినపత్రిక ఆదివారపు సంచికతో సహా

		రూ.	పై||సె
సంవత్సరం చందా	...	28	00
అర్ధ సంవత్సరం చందా	...	14	00
మూడు నెలల చందా	...	7	00
నెల చందా (పోస్టుద్వారా)	...	2	50
విడిప్రతి సాధారణ దినములలో	...		7
ఆదివారపు దినప్రతి	...		13

(చందాలు ముందుగా చెల్లించవలెను)

Regd No. M. 1118

సంపుటం 49 సంచిక 120

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

		రూ.	పై||సె
సంవత్సరం చందా	...	13	00
అర్ధ సంవత్సరం చందా	...	6	50
విడి ప్రతి	...		25

భారతి (సాహిత్య మాసపత్రిక)

సంవత్సరం చందా	...	12	00
అర్ధ సంవత్సరం చందా	...	6	00
విడి ప్రతి	...	1	00

మంగళవారం 31-7-1962 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

62-63 లో భారత ప్రణాళికకు 43½ కోట్ల డాలర్ల విదేశీ సహాయం

ఎయిడ్ ఇండియా క్లబ్ మేలో వాగ్దానం చేసిన మొత్తంకంటే 15½ కోట్ల డాలర్లు అదనంగా ఇవ్వాలని నిర్ణయం

అమెరికాఒక్కటే 50కోట్లడాలర్లిచ్చే సూచన: కొత్త సభ్యత్వరాజ్యాలచేకూడా పిరాళాలు

వాషింగ్టన్, జూలై 31:

భారత్‌కు అదనంగా 15 కోట్ల 50 లక్షలడాలర్ల సహాయం సమకూర్చడానికి అంతర్జాతీయ సహాయరాజ్యాలసంస్థ (ఎయిడ్ టు ఇండియా క్లబ్) నిన్న హామీ ఇచ్చింది.

గత మే లో వాగ్దానంచేసిన 28 కోట్లడాలర్లు కలుపుకొని మొత్తం సహాయం 43½ కోట్లవుతుంది.

అంతర్జాతీయ అభివృద్ధి సంఘం (ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ అసోసియేషన్) కూడా భారత పంచవర్ష ప్రణాళికకు సహాయ వృద్ధికి, వాగ్దానం చేసింది.

ఈ రెండు హామీల ఫలితంగా భారత్‌కు తృతీయ పంచవర్ష ప్రణాళికలోని రెండవ సంవత్సరానికి మరి 20 కోట్ల 50 లక్షల డాలర్ల అదనపు సహాయం లభించగలదు.

4 కోట్ల డాలర్ల లోటు

నిన్న జరిగిన భారత ఆర్థిక సహాయ సంస్థ (ఎయిడ్ టు ఇండియా క్లబ్) సమావేశంలో వ్యక్తిగతంగా పశ్చిమ్ జర్మనీ, అంతర్జాతీయ అభివృద్ధి సంఘం [illegible] కోట్ల డాలర్ల సహాయానికి వాగ్దానం చేసినవి

ఇతర రాజ్యాలుచేరి తమతో సమానమైన మొత్తం యిచ్చేపక్షంలో అమెరికా భారత్‌కు 1962-63 ప్రణాళికకు 50 కోట్ల డాలర్లు సహాయం చెయ్యడానికి లోగడ సిద్ధపడింది. మిగిలిన రాజ్యాలు చెయ్యగల సహాయంలో అప్పుడు 22 కోట్ల కొరత వచ్చింది. ప్రపంచబ్యాంకు ప్రధాన కార్యాలయంలో నిన్న భారత ఆర్థిక సహాయ సంస్థ సమావేశంలో కొత్తహామీలు వచ్చినప్పటికీ యింకా 7 కోట్ల డాలర్ల తిరుగు మిగిలింది.

కొత్తసభ్యుల హామీలు

బెల్జియమ్, ఇటలీలు ఆర్థిక సహాయ సంస్థలో సంపూర్ణ సభ్యత్వం వహించినవి అవి, ఆస్ట్రియా, హాలెండులు మొట్టమొదటిసారి భారత్‌కు సహాయాన్ని ప్రకటించినవి.

బ్రిటన్, ఫ్రాన్సు, కెనడా, జపానులు పూర్వం ప్రకటించిన మొత్తాలను హెచ్చిస్తూ నిన్న కొత్తప్రకటనలు చేసినవి.

జర్మనీ, అమెరికాలుమటుకు లోగడ చేసిన వాగ్దానం మొత్తాలను ప్రకటించలేదు.

అమెరికాతో సమానంగా 50 కోట్ల డాలర్లు మిగతారాజ్యాలు కూడా యిస్తే భారత్‌కు మొత్తం 115 కోట్ల డాలర్ల సహాయం లభించగలదు. ఇంతవరకు వచ్చిన హామీల మొత్తము 107 కోట్ల డాలర్లు. ఈతేరుకు ఎనిమిది కోట్ల లోగం అనగా 4 కోట్లు మిగిలిన రాజ్యాలుయిస్తే అమెరికా ఒక్కటే అంతమొత్తం యిస్తుంది. ఆ మొత్తం రాగల సూచనలు వెంటనే కానరావడం లేదు.

గతరాత్రి సహాయ సంస్థ సమావేశం ముగిసే వేళకు ఇతర రాజ్యాలు వాగ్దానం చేసిన 43½ కోట్ల డాలర్లు తానొక్కటే యివ్వడానికి అమెరికా నిర్ణయం చేస్తున్నట్లు తెలియవచ్చింది.

సభ్యత్వ రాజ్యాలు లోగడయిచ్చిన హామీలకంటె పెంచిన మొత్తం వివరం, కొత్తహామీ ప్రకారం భారత్‌కు లభించగల మొత్తం వరుసగా దిగువ తెల్పబడినది:

బ్రిటన్—160 లక్షలు; 940 లక్షల డాలర్లు

జపాన్—250 లక్షలు; 550 లక్షల డాలర్లు

ఫ్రాన్సు—800 లక్షలు; 450 లక్షల డాలర్లు.

కెనడా—50లక్షలు 330లక్షలడాలర్లు.

ఇదికాక మొట్టమొదటి సారిగా ఆస్ట్రియా, బెల్జియమ్, ఇటలీ, హాలెండు తలవరుసగా 50; 100; 530; 110లక్షల డాలర్లు సహాయం చెయ్యడానికి వాగ్దానం చేసినవి.

తృతీయ పంచవర్ష ప్రణాళికలో రెండవ పంచత్సరానికి హామీయిచ్చిన మొత్తాలు, మొదటిరెండు పంచత్సరాలకు కలిపి లభించే మొత్తాలు దిగువ తెల్పబడినవి:

ఆస్ట్రియా—50 లక్షలు; 50 లక్షల డాలర్లు.

బెల్జియమ్—100 లక్షలు; 100 లక్షలు.

కెనడా— 380 లక్షలు; 610 లక్షలు.

ఫ్రాన్సు— 450 లక్షలు; 600 లక్షలు.

జర్మనీ— 1890 లక్షలు; 3640లక్షలు.

ఇటలీ— 530 లక్షలు; 530 లక్షలు.

జపాన్— 550 లక్షలు; 1050 లక్షలు.

హాలెండు—110 లక్షలు; 110 లక్షలు.

ఇంగ్లండు— 840 లక్షలు; 2660 లక్షలు.

అమెరికా— 4250 లక్షలు; 9800 లక్షలు.

(ప్రపంచబ్యాంకు, అంతర్జాతీయ అభివృద్ధి సంఘం— 2000 లక్షలు:

కొత్తహామీల మొత్తం— 10,700 లక్షల డాలర్లు, తృతీయ పంచవర్ష ప్రణాళిక మొదటి రెండు పంచత్సరాలకు కలిపి—282650 లక్షల డాలర్లు.

అమెరికా 1962-63 లో ఇతర రాజ్యాలతో సమానంగా తానొక్కటే సహాయం పనికూర్చగలదని, అయితే ఏ పరిస్థితిలో నూతన మొత్తం 50 కోట్ల డాలర్లు మించదని విశదపరచింది.

ప్రణాళికకు ఇంకా అవసరం కాగల మొత్తాలు గురించి చర్చించేందుకు అంతర్జాతీయ సహాయసంస్థ సమావేశం మళ్ళీ జరుగుతుంది. తేదీ భారత ప్రభుత్వంతో సంప్రతించినమీదట నిర్ణయం కాగలదు.

క్రిందటి మేలో సహాయసంస్థ సమావేశం జరిగినప్పుడు జర్మనీ, బ్రిటన్, జపాన్, ఫ్రాన్సు, కెనడాలు 28 కోట్ల డాలర్ల సహాయం చెయ్యగలమని ప్రకటించినవి. నిన్నటి సమావేశంలో ఇవి మరికొంత మొత్తం వాగ్దానం చేసినవి కాగా కొత్తగా కొన్ని రాజ్యాలు సహాయం వాగ్దానంచేసినవి. వీటన్నింటి మొత్తం 43½ లక్షల డాలర్లు. అమెరికా ఒక్కటే 5000 లక్షల డాలర్లు వరకు సహాయం చెయ్యడానికి సిద్ధపడిన విషయం పాఠకులకు విదితమే.

ఉద్యోగ నిరుద్యోగ శాఖల్లో దేనికి మంత్రి

శ్రీనందా నెదుర్కొనే ప్రశ్న

న్యూఢిల్లీ, జూలై 30: తాము వుద్యోగశాఖకు మంత్రులా నిరుద్యోగశాఖకు మంత్రులా అని కొందరు అప్పుడప్పుడు తమర్ని ప్రశ్నిస్తూ వుంటారని ఆ ప్రశ్నకు జవాబేమిటో తమకు నిజంగా తెలియదని కేంద్రప్రణాళిక, కార్మిక, వుద్యోగశాఖల మంత్రి, శ్రీ గుల్జారీలాల్ నందా నేడోక సమావేశంలో వెల్లడి చేశారు.

ఉద్యోగుల సంఖ్యదోపాటు నిరుద్యోగుల సంఖ్యకూడా పెరుగుతూనే వున్న విషయంగూర్చి ప్రస్తావిస్తూ వారు తృతీయప్రణాళికలో మరో 1 కోటి 50 లక్షల మందికి ఉద్యోగావకాశాలు కల్పించబడుతున్నాయని మొత్తం 1 కోటి 17 లక్షలమందికి వుద్యోగాలుకల్పించుటయాని తెల్పారు. నిరుద్యోగ సమస్యాపరిష్కారానికి ప్రత్యేకనిధులు, బహుళప్రత్యేక యంత్రాంగం అవసరం కావచ్చునని వారన్నారు.

కేంద్ర రేడియోపయోగాలశాఖమంత్రి శ్రీ బి. గోపాలరెడ్డి హైదరాబాదులో మొన్న 27-న పంచవర్షప్రణాళికా ప్రచారశాఖను సందర్శించారు.

ఆల్జీర్స్‌లో రాజీ చర్చలకు ప్రధాని బెన్ ఖెడ్డా ఆహ్వానం

ఆయన ముఖ్యఅనుచరుడు బౌడియాఫ్ అపహరణ

ఆల్జీర్స్, జూలై 31:

స్పర్థలతో సతమతమౌతున్న ఆల్జీరియా జాతీయ నాయకులు జాతీయ సమైక్యతకు మార్గ మేర్పరచడానికై వెంటనే యిక్కడ సమావేశం కాదగునని ప్రధాని శ్రీ బెన్ యూసఫ్ బెన్ ఖెడ్డా అభ్యర్థించారు.

మొన్న తెల్లవారుఝామున ఆల్జీరియన్ గెరిల్లాలు ఆల్జీర్స్‌పై అధిపత్యం వహించిన 24 గంటలకు బెన్ ఖెడ్డా పై ఆహ్వానం ప్రకటించారు. ఆల్జీరియా సమస్యా పరిష్కారానికి పాటుపడనభిలషించే నాయకు లెల్లరూ సమావేశానికి రావచ్చునని కూడా ఆయన తెలియజేశారు.

ప్రస్తుతం ఓరాన్‌లో వున్న తిరుగుబాటు వర్గం నాయకుడు శ్రీ మహమ్మద్ బెన్ బెల్లాకు, బెన్ బెల్లా వ్యతిరేకులైన ఉప ప్రధానులు శ్రీ బెల్కాసిమ్ కరీమ్, మహమ్మద్ బౌడియాఫ్‌లకు (వీరు ప్రస్తుతం కబైలీ రాష్ట్రంలో వున్నారు), స్విట్జర్లాండు, టునీషియాలలోని ఇరవై మంత్రులకు శ్రీ బెన్ ఖెడ్డా పై విజ్ఞప్తి చేశారు.

ఆల్జీరియా పరిస్థితి ఏమీ బాగుగా లేదంటూ, నిరుద్యోగం పెరిగిందని, యూరోపియనుల సంస్థలు మూతపడుతున్నవని, ఆర్థిక పరిస్థితి క్షీణించిందని, పరుగుకుల నిల్వలు తగ్గి, ప్రజారోగ్యం దెబ్బ తింటున్నదని అన్నారు.

పార్లమెంటుకు ఆగస్టు 12 వ తేదీన జరుగవలసిన ఎన్నికలు వాయిదా వేయక తప్పదని, అయితే నిరవధికంగా వాయిదా వేయ వీలులేదని, ప్రజావాంఛ ప్రకటితం కావడానికి వెంటనే ఏర్పాట్లు చెయ్యాలని చెప్పారు.

ఆల్జీరియా స్వతంత్ర రాజ్యంగా వ్యవహరించ లేకపోవడంవల్ల దేశంలో ఆవర్తకాలు రావడమేకాక అంతర్జాతీయ రంగంలో ఒక కొరత కావస్తున్నదన్నారు.

"ప్రతిష్టంభన తొలగిపోయింది" ఖిదర్ వెల్లడి

ఆల్జీర్స్, జూలై 30: ఆల్జీర్స్ లోను, ఫ్రాన్సులోను మంతనాలు జరుపుతున్న బెన్ బెల్లా ముఖ్య అనుచరుడు శ్రీ మహమ్మద్ ఖిదర్ నేడు పారిస్‌నుంచి ఓరాన్‌కు విమానంలో వెళ్ళారు.

విమానాశ్రయంలో శ్రీ బెన్ బెల్లా శ్రీ ఖిదర్‌కు స్వాగతం చెప్పారు. తన దౌత్యం ఫలప్రదమైందని, ఇప్పుడు ప్రతి ఒక్కరూ భవిష్యత్తు ఆశాజనకమని భావిస్తున్నారని శ్రీ బెన్ బెల్లాకు చెప్పారు.

విలేకరులతో శ్రీ ఖిదర్ ముచ్చటిస్తూ మంగళవారంనాడు తాను ఆల్జీర్స్ వెడుతున్నానని, అచ్చట గురు, శుక్రవారాలలో రాజకీయ మండలి స్థాపన జరుగగలదని తెలియజేశారు.

మంగళవారంనాడే యిక్కడ బెన్ బెల్లా అనుచరులు, వ్యతిరేకులు ముఖ్య సమావేశం జరుపబోతున్నారు.

ఖిదర్, కరీం, బౌడియాఫ్‌లు ఈ సమావేశంలో పాల్గొనవచ్చునుకొంటున్నారు.

నిన్న తెల్లవారుఝామున ఆల్జీర్స్‌ను స్వాధీనం చేసుకొన్న గెరిల్లాలు నేడు నగరంలో భద్రతా చర్యలు తీవ్రతరం చేశారు.

ఆల్జీరియాకు స్వాతంత్ర్యం సిద్ధించినప్పటి నుంచి నిర్బంధంలోకి తీసుకోబడిన యూరపీయులు ముస్లిములను, యూరోపియనులను విడుదల చేశారు.

కబైలీలోని మూడవ విల్లయా (సైనికమండలం) రిప్పు తిక్కివ ఆగ విల్లయాలు యిప్పుడు బెన్ బెల్లాను, ఆయన నెలకొల్పిన రాజకీయ మండలిని బలపరుస్తున్నవని బెన్ బెల్లాకు అతి సన్నిహితులైన ఒకరన్నారు. ఆల్జీర్స్‌ను వశంచేసుకొన్నది కాబట్టి విల్లయా. అది అప్పటివరకు బెన్ బెల్లా వర్గంలో కాని, బెన్ ఖెడ్డా వర్గంలో కాని చేరకుండా తటస్థంగా వుంటున్నది.

బౌడియాఫ్ అపహరణ

టిటిజేజో, జూలై 31: ఆల్జీరియా తాత్కాలిక ప్రభుత్వంలో ఉపప్రధాని, బెన్ బెల్లా వ్యతిరేక అయిన శ్రీ మహమ్మద్ బౌడియాఫ్‌ను ఒకటవ విల్లయా (సైనిక మండలం) సైనికులు అపహరించి ఎర్పటికో వెళ్ళిపోయినట్లు గతరాత్రి యిక్కడ తెలియవచ్చింది.

తూర్పు ఆల్జీరియాలోని మిసిలాలో బౌడియాఫ్ సమావేశమవుతున్న ఖిదర్‌ను బెల్లా అభిమానులైన సైనికులు చుట్టుముట్టినట్లు అధికార వర్గాలు ఇంతకు ముందు వెల్లడించినవి. మిసిలాలో తన కుటుంబాన్ని చూచేందుకై బౌడియాఫ్ వచ్చినారట.

బౌడియాఫ్ వెంట మిసిలాకు వెళ్ళిన ముగ్గురు సైనికులను కూడా ఒకటవ విల్లయా సైనికులు అపహరించినారట. ఒక్క సైనికుడు మాత్రం తప్పించుకొని టిజి జేజోకు తిరిగివస్తున్నాడు.

మిసిలా ఒకటవ విల్లయా అధీనంలో వున్న కుండలంలో వున్నది.

గుల్హాతీ సంఘం నివేదిక

10 రోజుల్లో సమర్పణ

న్యూఢిల్లీ, జూలై 30: కృష్ణా గోదావరి నదీజలాల పంపిణీపైగుల్హాతీ సంఘం నివేదిక దాదాపు సిద్ధమైనట్టు తెలుస్తున్నది.

మహారాష్ట్ర, మైసూర్, ఆంధ్ర, మధ్యప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాలకు ఈ నదీజలాల పంపిణీగూర్చి వున్న వివాదం పరిష్కరించటానికి మే, 1961 లో ఈ సంఘం ఏర్పాటు చేయబడింది.

నివేదిక సమర్పణ 10 రోజుల్లో భారత ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు తెలుస్తున్నది.

సోషలిస్టు లక్ష్యసాధనకై

కాంగ్రెస్‌లో బాధ్యతగల పదవులు యువకుల పరం

శ్రీ సంజీవయ్య వెల్లడి: పాత అభిమానాలు పదులుకుంటే మాజీ కమ్యూనిస్టులకుకూడా స్థానం

బొంబాయి, జూలై 30:

కాంగ్రెస్ వ్యవస్థకు యువకులను, మేధావులను ఆకర్షించి కాంగ్రెస్‌ను సోషలిజం లక్ష్యసాధనకు సముచిత సాధనంగా తయారుచేయటానికి వారికి బాధ్యతాయుతమైన పదవులను అప్పగించటానికి ప్రయత్నిస్తామని అందుకు పథకం వేసుకున్నామని కాంగ్రెస్ అధ్యక్షుడు, శ్రీ డి. సంజీవయ్య నేటి ఉదయం ఇచట పత్రికాగోష్ఠిలో వెల్లడిచేశారు.

దీనివల్ల ఇంతవరకు కాంగ్రెస్ ఆవడి కాంగ్రెస్ సహవాసంలో ప్రవేశపెట్టిన సోషలిజం కార్యక్రమాన్ని అమలుచేయలేదనే అర్థంకాదని, భూసంస్కరణలు, ఎస్టేటు సుంకం మొదలైనవన్నీ సోషలిజం పద్ధతుల నిర్వహణలో కాంగ్రెస్ పురోగమిస్తున్నట్టు విరూపిస్తున్నాయని వారు స్పష్టపరిచారు.

మాజీ కమ్యూనిస్టులు పాత అభిమానాలను తొలగించుకొని కాంగ్రెస్‌లో చేరితే తామేమి భయపడమని వారు అన్నారు. మానసిక పరివర్తన కలిగి సందువ కాంగ్రెస్‌లో చేరగోరుతున్నవారేమోఖాయపరచుకోవటానికి కాంగ్రెస్ వ్యవస్థలో అన్ని స్థాయిలోనూ తనిఖీ సంఘాలు లున్నాయని కాంగ్రెస్‌లో చేరినతర్వాత వ్యవస్థను చేటు లేకుండానికి ప్రయత్నించేవారిపై పార్టీ ఎల్లప్పుడూ క్రమశిక్షణాదార్యతీసుకోగలదని వారు తెల్పారు.

పోషలిజం గమ్యంవైపు పాగే యాత్రలో తాటేసినడకకు కారణం వ్యవస్థలో యువకులు తక్కువగా వుండటంవల్లనా? వున్నత నిస్వార్థత స్థాయిలో శీలికల ఏర్పడివుండటమేనా? కాదా అని ఒకరు ప్రశ్నించగా అక్కడకూడా అభిప్రాయ భేదాలు వుండవచ్చును కాని దానివల్ల కాంగ్రెస్ సిద్ధాంతాలెగూర్చి తీవ్రభేదాభిప్రాయాలున్నాయనుకోవటం పొరపాటని నిర్ణయాలు తీసుకోవటం జరిగితే పార్టీలో ప్రతి ఒక్కరూ వాటిని ఆచరించగోరుతారని వారు జవాబిచ్చారు.



ఎంతసేపని ఇలా మాచోనూ కాళ్ళు లాగుతున్నాయి-సిగ్నలు కాస్త తొరగా రిపేరుచేయించండిబాబూ-

గుజరాత్ కాంగ్రెస్‌లో అక్రమవర్గవున్నట్లు ఆరోపిస్తూ నూతన గుజరాత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ శాకూర్ భాయ్ దేశాయ్ చేసిన ప్రకటనగూర్చి ఒక విలేఖరి ప్రశ్నించగా శ్రీ సంజీవయ్య శ్రీ దేశాయే ఆ ఆరోపణను తమతో చేసి వుండవలసిందని ముఖ్యంగా శ్రీ సాదిక్ అలీ అచట దర్యాప్తు జరుగుతున్నప్పుడు వారితో చెప్పివుండవలసిందని అన్నాను. ఎక్కడైనా ఇట్టి ఆరోపణలు వస్తూనే వుంటాయని ప్రతికేసులో దర్యాప్తులు సాగించి ఆరోపణలు నిరూపింపబడితే అందుకు బాధ్యులైనవారిని శిక్షించటం జరుగుతున్నదని వారు తెల్పారు.

అంతరాష్ట్ర వివాదాలగూర్చి అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్తూవారు గోవా మహారాష్ట్రలో కాని మైసూరులో కాని విలీనంచేసే సమస్యను క్షేత్రం గోవాలో స్వతంత్ర పరిపాలన ముగింపుకు చేరాలని నిశ్చయించుకు నేంతవరకు వాయిదా వేసి వుంచాలని తెల్పారు. గోవా భవిష్యత్తునుగూర్చి నిన్న గోవానుండి కొద్దిమంది బొంబాయినుండి కొద్దిమంది తమకు విజ్ఞప్తులు చేశారని వారుచెప్పారు.

మహారాష్ట్ర మైసూర్ సరిహద్దు వివాదంపై ప్రస్తావిస్తూ రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కలుసుకుని పరిష్కార మార్గాన్ని ఆలోచించుకోవాలనే సూచనకు తాను సుముఖులమని ఇదివరలో వారిరువురి సమావేశం సమస్యా పరిష్కారానికి తోడ్పడలేకపోయినా మైసూర్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పడినందున భూవివాదం పరిష్కారం కనబడుతుందని ఆశిస్తున్నామని వారన్నారు.

మద్రాస్ ఆంధ్ర సరిహద్దు వివాదంలో పటాన్చెరు నూతింసాయడిడింపైమూర్, మహారాష్ట్ర అట్టి అప్పం

(4 వ పేజీ చూడుడు)

మద్రాసు-కలకత్తా మెయిల్‌కు ప్రమాదం

పొన్నేరివద్ద 8 బోగీలు పట్టాలు తొలగి 28 మందికి గాయాలు

రాత్రి 2-30కు డూప్లికేట్ మెయిల్ ప్రయాణం

మద్రాస్, జూలై 31:

మద్రాస్-హౌరా మెయిలు యిక్కడకు 20 మైళ్ళదూరాన గల పొన్నేరివద్ద గతరాత్రి ప్రమాదానికి గురియై ఎనిమిది రైలుపెట్టెలు పట్టాలు తప్పిపోయాయి. 28 మంది గాయపడ్డారని తెలుస్తోంది.

రైలు యింజన్‌కు పెట్టెలకు గల 'కప్లింగ్' ఊడి జారిపోయిందువల్ల యింజనూ పెట్టెలూ విడిపోయి, యీ ప్రమాదం జరిగిందని భావిస్తున్నారు. వైద్య సహాయం తో వెంటనే ఒక ప్రత్యేక రైలు ప్రమాద స్థలానికి వెళ్ళింది.

'పెద్దగండంగట్టెక్కింది'

గాయపడ్డవారిలో ఒకరికి పెరంబూర్‌లో చికిత్స చేశారు. ఒకరికి పొన్నేరిలోనే తక్షణం చికిత్సచేశారు.

రైలుకుగల మొత్తం 12 బోగీలలోను 8 బోగీలు పట్టాలు తప్పాయి. వాస్తవానికి డ్రైవర్ జాగ్రత్తవల్ల పెద్ద గండం గడిచిందనీ, కొన్ని రైలుపెట్టెలు, బోల్తాపడే దశలో పట్టాల అంచున నిలిచివున్నాయని తెలుస్తోంది. ఇంజిన్‌కు గల రైలు పెట్టెలకూ గల 'కప్లింగ్' పట్టు జారిపోయి యీ ప్రమాదం జరిగింది.

ఇంజిన్‌కు గల చిన్నతరగతులబోగీలు పట్టాలు తప్పిపోయాయి. ఉదయం రెండున్నర గంటలకు మరో రైలు యిచ్చట్టి ప్రయాణికులను తీసుకుని కలకత్తాకు బయలుదేరింది. కొంతమంది మరి ప్రయాణంచేయలేమని చెప్పగా తిరిగి మద్రాస్‌కు తీసుకు వెళ్ళారు. పొన్నేరి స్టేషన్‌కు దగ్గరగా ప్రమాదం జరిగినందువల్ల కొంత సమయమే గాని, అసమయంలో పెద్దవాన పడుతున్నది. వైద్యసహాయం యిందువల్ల కొంత ఆలస్యమైంది.

గాయపడ వారిలో 20 మంది ప్రయాణం

పొన్నేరిలో బయలుదేరిన డూప్లికేటు మెయిలు సెల్లూరుకు అసలు చేరకన్న 7 గంటలు ఆలస్యంగా 6-40 నిలకు చేరింది. రైలులోని ప్రయాణికులను ఆంధ్రప్రతిక విలేఖరి విచారించగా సుమారు 30 మందిపై ప్రమాదంలో గాయపడ్డారని, అందులో 20 మంది రైలులోనే వెళ్తున్నారనీ, ప్రథమచికిత్స వెంటనే అందిందనీ తెలుస్తున్నది.

కొత్త డిజైనులో రుపీల నోట్లు

బొంబాయి, జూలై 30: రెండు రూపాయల నోట్లను త్వరలోనే కొత్త డిజైనులో జారీ చేయబోయేట్లు రిజర్వుబ్యాంకు నేడు ప్రకటించింది.

కొత్త నోట్లు చెలామణీలోకి వచ్చిన తర్వాతకూడా కొంతకాలంపాటు పాత నోట్లు చెలామణిలో వుంటాయి. కొత్త నోటు పాతనోటు ముఖ్యమైన తేడా ఒక్కటే. పాతవాటిమీదవున్న ఆశోక స్తంభానికి బదులు కొత్తవాటిపై పులిబొమ్మ వుంటుంది. రంగులలో కొంచెం తేడావుంటుంది.

కొలంబియాలో పెద్దభూకంపం

ఆస్తి ప్రాణనష్టం విశేషంగా ఉండే సూచన. పెరీరాలో 40మంది మృతి 150 మందికి గాయాలు

బొగోటా (కొలంబియా), జూలై 31: గతరాత్రి గ్రీనిచ్ కాలమానం ప్రకారం 8.20 కి కొలంబియాలో పెద్ద భూకంపం సంభవించింది.

ఆస్తి ప్రాణనష్టాలు, వివరం ఇంకా తెలియలేదు గాని, విస్తారంగానే వుండవచ్చునని భయపడుతున్నారు. చాలా ప్రాంతాలలో వార్తాప్రసార సాధనాలు పనిచేయటంలేదు.

పెరీరా అనేచోట ఒక ఫ్యాక్టరీ కూలిపోయి 40 మంది మృతి చెందారనీ, 150 మంది గాయపడ్డారనీ తెలియవచ్చింది.

పల్మిమ్ ప్రాంతంలోని కాలీపట్టణంలో ఒక చర్చిపడిపోయి 7గురు మరణించారట.

బొగోటా నగరంలో కూడా ఒక మిదంనేపు భూమి బాగా కదలాడిపోయింది కొద్దులలో పడుతున్న వారికికూడా భూమి కంపిస్తున్నట్లు తెలిసింది. అయితే ఇక్కడ నష్టం ఏమీ వాటిల్లలేదు

అండీస్‌లోని జియో ఫిజికల్ ఇన్‌స్టిట్యూటు వారు మూడుగంటల కాలంలో మూడుసారులు భూమి కంపించినట్లు ప్రకటించారు. కడపటిసారి కంపం 9 పాయింట్లు వుండిట. భూకంపం తీవ్రతకు అత్యధిక ప్రమాణం 12 పాయింటు బొగోటాకు పడమటను 160 మైళ్ళదూరంలో ఈ కంపం కేంద్రీకృతమయిందనీ, కొలంబియా అంతటా దాని ప్రభావం కనిపించిందనీ కూడా ఆ సంస్థ వారు ప్రకటించారు.

శాసనసభ జాబితాలు పూర్తి

ఫిర్యాదులకు, దరఖాస్తులకు ఆగస్టు 9 వరకూ గడువు

హైదరాబాద్, జూలై 28:— ఆంధ్రప్రదేశ్‌లోగల 300 శాసన సభా స్థానాలకుగల ఓటర్ల సవరణలు చేసూ ఆయా జాబితాలు 10-7-62 న ప్రకటించడమైనవి. అర్హులైన పౌరులు పేర్లు ఏవేవో యిందులో లేకపోతే వాగు ఆగస్టు 9 వ తేదీలోపున రిజిస్ట్రేషను అధికారులకు తెలియచేసుకోవచ్చును. ఈ సందర్భంలో అభ్యంతరాలు తెలిపేవారు, అందుకు నిబంధించిన, 7 వ నెంబరు 8 వ నెంబరు ఫారాలలో రాసి అధికారులకు తెలుపుకోవాలి. హైదరాబాదు, సికింద్రాబాదులవారు తమ ఫిర్యాదులను డిప్యూటీ కమిషనర్ యెదుట చేసుకోవాలి.

నిబంధనల కనుగుణంగా లేని దరఖాస్తులను నిర్ణీత సమయంలో అందని ఫిర్యాదు పత్రాలను అధికారులు తిరస్కరించవచ్చును. వీటికి రూపొందించిన ఫారాలు అచ్చుకొక్కరిలేదు టైపుచేసినవిగాని, వ్రాసినవైనా పరిశీలనకివస్తాయి.

తొలి అంతరిక్ష నౌక

ఆస్ట్రేలియా ఆకాశంలో పేలిపోయింది

కేప్ కెనెడీ, జూలై 31: ఆస్ట్రేలియా ఆకాశంలో ఒక అంతరిక్ష నౌక పేలిపోయిందని అమెరికా ప్రకటించింది.

ఈ నౌకలో ఎవరు లేరు. ఇది ఒక రాకెట్ పేలుడు పదార్థం. ఇది ఆకాశంలో పేలిపోయి ఆకాశంలో ఒక పెద్ద మేఘం ఏర్పడింది. ఇది ఆకాశంలో ఒక కాంతి వలయంగా కనిపించింది.

ఈ పేలుడు ఆకాశంలో 100 మైళ్ళ ఎత్తులో జరిగింది. ఇది ఆకాశంలో 1000 మైళ్ళ దూరంలో కనిపించింది.

ఈ పేలుడు ఆకాశంలో ఎలా జరిగిందో తెలియలేదు. ఇది ఆకాశంలో ఒక పెద్ద మేఘం ఏర్పడింది. ఇది ఆకాశంలో ఒక కాంతి వలయంగా కనిపించింది.

అమ్మకమునకు

ఉక్కుపుడర కుర్చీలు, సోఫాలు, టీపాయిలు, ఉక్కు స్టూల్స్ లభించును, Basheer's Novelty Palace, 112, Devaraja Mudali St., Madras-3

అడ్వాన్సు పొందండి

800, 600 లేక 1200రూ॥, 50వ.పై. 1 రూ॥, 2 రూ॥వడ్డున ప్రతినెలా, రెండు యేండ్లలో తిరిగివెళ్లించు వడ్డీతో పొందండి. SUJATA (Pri) LTD., 40, Qutab Road, DELHI.

రిజిష్టర్డు ఉబ్బసం హిమాలయన్ మూలికౌషధాయువేదం (ఫీ5) 15-3-62పిర్జ్ మైనాదు వుచ్చుకుంటే ఉబ్బసం, రొమ్ము పడిశం, పూపిరాడకపోవుట, మొదలైనవి పూర్తిగా నయమగును. జాబులుయింగ్లీషులో వ్రాయండి. Manager, SHRI MAHATMA SIDH BABA SEVA ASHRAM P.O. Chitrakot, U.P.

ఫిలింస్ డివిజన్
ప్రదర్శనములు

పిల్లల థియేటరు, మౌంట్ రోడ్. 1962 జూలై 30 నుండి ఆగస్టు 2వరకు రోజూ సా॥ 6 గంటకు

ప్రోగ్రాము: మధ్యప్రదేశ్, ప్రైమింగ్ ఫర్ ఇండస్ట్రీ, ఇమ్యూనిటీ టూ పాప్, లవ్ లియస్ ఫైబర్ (కలరు) నేటి భారత వార్తాచిత్రము, మరియు ఇటీవలి చలనచిత్రము "ది న్యూ స్పిరిట్" ప్రవేశ రుసుము: రు 0-25 న.పై.

డాక్టర్ వృత్తి చేయండి!

విరామకాలంలో ఇంటిలో లోపల ట్యూషన్ ద్వారా హోమియోపతి నేర్చి, గవర్నమెంటు రిజిష్టర్డు కాలేజద్వారా డిప్లొమా పొందండి. ప్రాక్టికల్ శిక్షణ చితం. పంటనేర్పాయండి. INDIAN HOMOEOPATHIC COLLEGE (APM), JULLUNDUR CITY

నోటీసు

మా కుటుంబ ఆస్తి వంపకమునకుగాను నియమింపబడిన పంచాయతీదార్లు చేసిన తీర్మానము ప్రకారము కనకమ్మ సత్రం గ్రామం బజారు వీధి, ఉత్తరగోడలో వుండు 1/71 నెంబరు ఇంటియందు మా తండ్రిగారగు సుబ్రమణ్యం శెట్టిగారికి ఏ విధమైన వరాధీనము చేయుటకుగాని సదరు ఇంటిమీద అప్పుచేయుటకుగాని ఎట్టి అధికారములేదు. సదరు ఇంటి మీద ఇంతవరకు యెట్టి అడుమానములు లేవు. మా తండ్రిగారివలన యేవిధమైన వరాధీనము పొందినను వారికి ఆ ఇంటిపై అప్పు ఇచ్చినను చెల్లనేరవు. సదరు ఇల్లు నాకున్ను, నాతమ్ముడు రామచంద్రయ్య శెట్టి కిన్ని పక్కు బాయతలు కలిగి యున్నది. మా తండ్రిగారికి యేలాటి అప్పు విక్రయములు చేయుటకు అధికారము లేదు.

పి. లోకనాథం శెట్టి
30-7-62 || కనకమ్మసత్రం

రెంటపాళ్లలో మాధ్యమిక పాఠశాల

పత్తిపల్లి, జూలై 27: పత్తిపల్లి తాలూకా రెంటపాళ్లలో శ్రీ మక్కపాటి వెంకటమురహరిరావు మాధ్యమిక పాఠశాలకు పత్తిపల్లి బి. డి. ఓ. శ్రీ బి. నరసింహారావు యీనాటి 19వ తేదీన ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు పంచాయతీఅధ్యక్షుడు శ్రీ మక్కపాటి మహాన్నతరావు అధ్యక్షత వహించారు. డా॥ జి. లోటయ్య తెండా ప్రతిష్ఠాపన గావించారు.

కావలెను

మెట్రిక్ లోపు, వైన18-35 సం॥లవారు 70,రోజులకు3 బాటా పైజంట్లు కావాలి."వాణిజ్యప్రభ" హైదరాబాద్ 1కు2MOపంపి ఫారం తూల్పొందాలి.

కావలెను

నెలకు రు. 120మొదలు 210వరకు జీతములుగల టెలిఫోన్ ఆపరేటర్లుగను, టెలిగ్రఫిస్టులుగను, ఫైర్‌లెస్ ఆపరేటర్లుగను శిక్షణ పొందుటకు S.S.L.C. or Matric పాస్ లేక ఫైయిల్ విద్యార్థి విద్యార్థినులు కావలెను. వివరములకు, ధరఖాస్తు ఫారములకు 50 N.P. M.O. తో క్రింది చిరునామాకు వంపవలెను. N. MASTAN RAO Correspondent U. T. T. College, Arundelpet Guntur-2

వేలంనోటీసు

కృష్ణాజిల్లా, గుడివాడ తాలూకా, డోకిపర్రు గ్రామములో వేంచేసియున్న శ్రీ అగస్త్యేశ్వరస్వామివారి దేవస్థానమునకు చెందిన సంపూర్ణ హక్కు భుక్తులుగల, యీ దిగువ వుదహరించబడిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని డోకిపర్రు గ్రామములో పైన తెలుపబడిన సదరు దేవస్థానమువద్ద 17-8-1962 శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలు లగాయతు సాయంత్రం 5 గంటలవరకు కృష్ణాజిల్లా హిందూమత దేవాదాయ ధర్మాదాయములు అసిస్టెంటు కమిషనరుగారి సమక్షమున పై దేవస్థానము ఎగ్జిక్యూటివు ఆఫీసువద్ద బహిరంగ వేలంలో విక్రయించబడునని తెలియజేయడమైనది.

షెడ్యూలు దాఖలా స్థిరాస్తి

గ్రామము: డోకిపర్రు. సర్వే నెంబరు: 549/5. యం॥ సెంట్లు: 0-40 ఇండ్లు కట్టుకొనుటకు పనికివచ్చు ఖాళీస్థలము. హద్దులు: (1) తూర్పు: ఋజువరం రోడ్డు (2) దక్షిణం: ఋజువరం రోడ్డు మరియు సమితి హైయర్ ఎలిమెంటరీ పాఠశాల (3) పడమర: వీరమాచనేని రామస్వామి వగైరాలు (4) ఉత్తరం: వీరమాచనేని గణేశ్వరుడు వగైరాలు.

వేలంపాట షరతులు వగైరా వివరములు దేవస్థానము ఎగ్జిక్యూటివు ఆఫీసువద్దనుండి పొందవచ్చును.

యమ్. ఆనందమోహనరావు,
ఎగ్జిక్యూటివు ఆఫీసరు.
డోకిపర్రు, 25-7-62.

తెలంగాణ

తం. భద్ర అనకట్టవద్ద జాతీయ బాల్ బాడ్మింటన్ పోటీ

సమాఖ్య హైదరాబాద్ సమావేశంలో నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, జూలై 29:

ఎనిమిదవ జాతీయ బాల్ బాడ్మింటన్ పోటీలు డిసెంబర్ మూడవ వారంలో తుంగభద్ర అనకట్టప్రాంతంలో జరుగగలవని భారత బాల్ బాడ్మింటన్ సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ హమీద్ మానేడికక్కడ ప్రకటించారు.

నేడిక్కడ జరిగిన సమాఖ్య సమావేశంలో పైనిర్ణయం జరిగింది.

కాంపెడ్డూరీలో జాతీయ పోటీలు నిర్వహించేందుకు మొదట నిర్ణయించారు. అయితే కొన్ని యిబ్బందులవల్ల ఈ నిర్ణయం మారినట్లు తెలుస్తున్నది. బహుశా 1966 లో బీహార్ ఆంధ్రులకు జాతీయ పోటీలు నిర్వహించే అవకాశమివ్వవచ్చు.

తుంగభద్ర ప్రాంతంలో జాతీయ పోటీలు జరుగబోవడం ఇదే మొదటి సారి.

మైసూర్ లో గోవా లీనం...?

ముఖ్యమంత్రి నిజలింగప్ప ఆశాభావం

(ఆంధ్రపత్రిక ప్రత్యేక విలేఖరి)

బెంగుళూర్, జూలై 28:

మైసూరు ముఖ్యమంత్రి శ్రీ యస్. నిజలింగప్ప నేడు శాసనసభలో ప్రసంగించినప్పుడు గోవా మైసూరులో చేరిపోగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

రాష్ట్ర ప్రభుత్వ పరిపాలన క్రిందకు రాని భూభాగమొక్కటి మిగిలి వుంటం సక్రమమేనా? అని శ్రీ వి. యస్. పాటిల్ ఒక అనుబంధ ప్రశ్న వేయగా ముఖ్యమంత్రి జవాబు చెబుతూ ఆసాధారణ ఆత్మ పరిపరిస్థితులక్రింద ఆలాంటి ఖర్చు సక్రమమేనన్నారు. గోవాకు పంపబడిన మైసూరు ఉద్యోగులకు న్యాయమైన మెతాలు అడ్వాన్సుగాయిచ్చి ఉన్న విషయాన్ని ఆయన అంగీకరించారు. సైనిక దళాల అవసరాలను గూడా తీర్చవలసి వచ్చిందన్నారు.

భవ స్వీకరణ బిల్లుపై జరిగిన చర్చకు అర్థికమంత్రి శ్రీ బి. డి. జట్టీ సమాధానమిస్తూ యీ విషయంలో వెచ్చించిన మొత్తాన్ని కేంద్రమునుండి తిరిగి రాబట్టుకోవలసి ఉన్నదన్నారు.

తాను ఖర్చుపెట్టిన మొత్తాన్ని చెల్లించవలసినదిగా కేంద్రాన్ని అభ్యర్థించి ఉన్నామని అయితే యిది శాంతి భద్రతలకు సంబంధించిన విషయమైనందువల్ల రాష్ట్ర ప్రభుత్వం యీ న్యాయాన్ని భరించవలసి వచ్చిందనీ శ్రీ బుచ్చి గౌడకు ముఖ్యమంత్రి జవాబిచ్చారు.

కృష్ణన్‌పై తేవర్ విజయం

డచ్ టెన్నిస్ ఫైనల్లో

హిల్వెర్సమ్, జూలై 29: నేడిక్కడ డచ్‌లాన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ సింగిల్స్ ఫైనల్సులో పురుషుల ఛాంపియన్ శ్రీ ఆర్. తేవరీ (ఆస్ట్రేలియా) భారతీయ మేటి ఆటగాడు శ్రీ ఆర్. కృష్ణన్‌ను 4-6, 6-8, 6-3, 7-5, గేములలో ఓడించాడు.

శ్రీ తేవర్ ఈ సంవత్సరం ఆస్ట్రేలియా, ఇటలీ, స్విట్జర్లాండు, ఫ్రాన్సు, బెల్జియన్ హాలెండు టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లను పాధించి వున్నాడు. డబుల్స్ ఫైనల్సులో కృష్ణన్, రూప్ లు ముల్లగన్ వుడ్ కోర్టులను ఓడించారు.

ఇటలీపై స్వీడన్ విజయం

డేవిస్‌కప్ ఐరోపా మండలం ఫైనల్లో

బర్మింగ్ (దక్షిణ స్వీడన్), జూలై 29: డేవిస్‌కప్ టెన్నిస్ ఐరోపా మండలం ఫైనల్లో స్వీడన్ ఇటలీని 4-1 గేములతో ఓడించింది.

ఈ మండలంలో కాలు గేడ్డుగా ఇటలీ ఓటమి ఎరుగదు.

ఇటాలియన్ ఆటగాళ్ళు గార్డిని, పిరోలాలు డేవిస్‌కప్ పోటీలనుండి విరమించుకున్నట్లు అధికార ప్రకటన వెలువడింది.

ఆస్ట్రేలియా వెళ్లే బ్రిటిష్ క్రికెట్ జట్టు

లాక్ మినహాయింపు

బాటింగ్ హౌస్, జూలై 30: వచ్చే శీతకాలంలో ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లలో పర్యటించే ఎమ్. సి. సి (క్రికెట్) జట్టుకు క్రింది ఆటగాళ్ళు ఎన్నుకోబడినారు.

డెక్స్టర్ (కెప్టెన్), అలెన్, బారింగ్టన్, బార్ట్ లీ, కౌడ్రే, గ్రావెనీ, ఇల్లింగ్ వర్త్, బి. ఆర్. కెట్, లార్డ్, మార్క్స్, పార్ఫిట్, ఫుల్లార్, షెప్పర్డ్, వి. పి. స్మిత్, స్టాథామ్, టిట్మస్, ట్రూమన్.

సింగపూర్ లో భారత హాకీ జట్టు

సింగపూర్, జూలై 29: ఆసియా (టోర్నమెంటులో పాల్గొనేందుకై జకార్తా వెడుతూ సింగపూర్‌లో మలయా సమాఖ్యతను పెక్కు మ్యాచీలలో పాల్గొనేందుకై భారత హాకీజట్టు విమానంలో నేటి వుదయం మిక్కడకు వచ్చింది.

భారత జట్టుతో ప్రపంచం బలిపిక్ పోటీలలో పాల్గొన్న తొమ్మిది మంది ఆటగాళ్లు కలరు.

సంగ్రహవార్తలు

హిల్వర్సమ్‌లో జరుగుతున్న డచ్ లాన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలలో శ్రీ ఆర్. కృష్ణన్ (భారత) శ్రీ మార్టిన్ ముల్లిగన్‌ను (ఆస్ట్రేలియా) 3-6, 6-3, 6-1, 4-6, 6-0 గేముల తోను, శ్రీ రాడ్ తేవర్ (ఆస్ట్రేలియా) శ్రీ ఫౌల్వెస్‌ను (దక్షిణాఫ్రికా) 6-4, 7-5, 6-4 గేములతోను ఓడించి ఫైనల్సుకు చేరుకొన్నారు.

మద్రాసులో జరుగుతున్న ఎమ్. ఎఫ్. ఎ. షీల్డ్ ఫుట్ బాల్ పోటీలలో శుక్రవారం వాడు చెంగుర్గా జట్టు హిందూస్తాన్ ఎయిర్ క్రాఫ్ట్, సికింద్రాబాద్ తమ్ ఎ. ఎమ్. ఇ. సెంటర్‌పై ఒక్క గోలుతో ఓడించి ఫైనల్సుకు వచ్చింది.

డమాస్కస్, జూలై 29: సిరియా అంతర్గత వ్యవహారాలలో అన్యాయంగా జోక్యం చేసుకుంటున్నట్లు ఆరోపించటం పట్ల ప్రభుత్వం ఐక్య రాజ్యసమితి సభలో నిన్న ఒక ఫిర్యాదు దాఖలు చేసింది.

ప్రణాళిక విజయానికి రైల్వేపనివారి తోడ్పాటు

మంత్రి స్వర్ణ్ సింగ్ విజ్ఞప్తి

ఉద్యోగాలు తీసివేసినవారికి తిరిగి ఇవ్వాలని శ్రీ గురుమూర్తి విజ్ఞప్తి

ఉదయపూరి, జూలై 30:

"భిన్నాభిప్రాయాలు ప్రభుత్వరంగంలోకూడా అధికారులకు పనివారికి మధ్య వుండకపోవు. ఉంటాయిగాని ప్రణాళికా లక్ష్యం విషయంలో మాత్రం అటువంటి భేదాభిప్రాయం యెంతమాత్రం ఉండరాదు. మూడో ప్రణాళికను విజయవంతం చేయడానికి రైల్వే పనివారంతా కృషియాలి" రైల్వేల మంత్రి శ్రీ స్వర్ణసింగ్ అఖిలభారత రైల్వేపనివారి సమాఖ్య వార్షికోత్సవాన్ని ప్రారంభిస్తూ చెప్పారు.

"రైల్వేవారి అభియోగాలు యివి: పనివారిమధ్య యాజమాన్యం మధ్య సత్సంబంధాలు కార్యదక్షతలో పెంపు కార్యరూపేణా అభివృద్ధి. యివిసాధిస్తే ప్రజల జీవనస్థాయినికూడా మనం పెంచినవారమౌతాం. రైల్వేవారికిగల భాగ్యతిలను వారు మరింత పరస్పర విశ్వాసంతో నిర్వహిస్తారని నేను ఆశిస్తున్నాను" అని శ్రీ సింగ్ చెప్పారు.

పనివారు కోరినట్లుగా తగాదాల పరిష్కారానికిగాను ఒక చట్టబద్ధమైన పరిష్కార యంత్రాంగానికి తగినదాన ఒక ఉద్యోగతాత్కాలిక 'మండలి' (ఫోరం) ని ఏర్పర్చుటని యిరువర్గాలు దాని నిర్ణయాలకు కట్టుబడివుండటం మంచిదని శ్రీ స్వర్ణసింగ్ అన్నారు.

"అపలు యిప్పుడుకూడా తాత్కాలికమైన ట్రిబ్యునల్ ఏర్పాటుచేస్తున్నట్లు గదా?" అన్నారు. రైల్వేవారు ప్రజలకు రైల్వేలు తమ స్వంతఆస్తి అనే భావన కలిగించాలని మంత్రి విజ్ఞప్తిచేశారు.

మూడురోజులపాటు జరుగనున్న రైల్వే సమాఖ్య వార్షిక సమావేశంలో ఆ సమాఖ్య అధ్యక్షుడు శ్రీ గురుమూర్తి ప్రసంగిస్తూ 1960 లో జరిగిన సమ్మెకు రైల్వేవారికి ప్రభుత్వం పారిశ్రామిక సత్సంబంధాల యంత్రాంగం వల్ల యిలాంటి ప్రయోజనంలేదనే విషయం ప్రజలకు తెలిపిందని అన్నారు. పారిశ్రామిక తగాదాలచట్టం కేవలం పనివారిపై మరిన్ని జుల్మాలు చేయడానికే పనికివస్తున్నదన్నారు.

ఈ వార్షికమహాసభలో రెండువేల మంది (అభ్యాగతులు గాక) ప్రతినిధులు హాజరయ్యారు.

'ఉద్యోగాలు తీసివేసినవారికి తిరిగి యివ్వుని' శ్రీ గురుమూర్తి విజ్ఞప్తి చేశారు. రైల్వే ప్రముఖుల దర్శాపు సంఘం ఏర్పాటును మేంకూడ హర్షిస్తాము అని, రెండో రైల్వేశాఖ సంఘంచేసిన కొన్ని సౌకర్యాల తగ్గింపును తాము అంగీకరించలేమని ఆయన చెప్పారు.

పశ్చిమ రైల్వే పనివారి సంఘం అధ్యక్షురాలు శ్రీమతి మైకెల్ కాలా ఆహ్వానితులకు స్వాగతం చెబుతూ రైల్వేపనివారు యెల్లప్పుడూ రవాణాదారులతోను పరిశ్రమల ఎదుటనేగాను ప్రభుత్వానికి సాయపడి పనిలో విసులు బాటు కలిగించాలనే అనుకుంటున్నారని చెప్పారు.

రైల్వే జాతీయ సమాఖ్యకూ, రైల్వే సమాఖ్యకు మధ్య ఐకమత్యం వుండాలని శ్రీ కీలర్ అల్వారిస్ (ప్రధాన కార్యదర్శి) విజ్ఞప్తిచేశారు.

ఉపాధ్యాయులకు కొత్త జీతపు స్కేళ్లు

మున్సిపల్ పరిపాలనా శాఖ డైరెక్టరుకు విజ్ఞప్తి

గుంటూరు, జూలై 27:—ఇటీవల ప్రభుత్వం ప్రకటించినట్టు కొత్త జీతపు స్కేళ్లు ఉపాధ్యాయులకు అమలు చేయవలసిందని కోరుతూ మున్సిపల్ ఉపాధ్యాయ సంఘంవారు మున్సిపల్ పరిపాలనాశాఖ డైరెక్టరుకు విజ్ఞాపనా పత్రాన్ని సమర్పించుకున్నారు.

ఉపాధ్యాయ సంఘాధ్యక్షులు శ్రీమతి లిల్లీ ప్రకాశరావు, కార్యదర్శి శ్రీ ఎస్. సుబ్బారావు డైరెక్టరుగారిని కలుసుకొని గత రెండేండ్లుగా కొత్త జీతపు స్కేళ్లు అమలు జరుగబడలేదని, చాలాకాలంనుండి ఇంక్రిమెంటులూడా యివ్వటంలేదని, 1959 నుండి హెడ్మాస్టర్ 'డ్యూటీ అలవెన్సు' కూడా ఆపివేయబడిందనీ తెలియజేశారు. ఆయా పర్యాయాలు స్పెషల్ ఆఫీసరుకు తెలుపుకున్నామని, యింతవరకు ప్రయోజనం కలుగలేదని, అందుచేత డైరెక్టరుగారే స్వయంగా యీ విషయాన్ని విచారించాలని ఉపాధ్యాయ సంఘంవారు కోరగా, యీ విషయం ఆలోచించగలనని డైరెక్టరు చెప్పారని తెలుస్తున్నది. (స్వ. వి.)

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7
ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8. మ॥ 1-30; సా॥ 6; రా॥ 9]

బుధవారం, ఆగస్టు 1

హైదరాబాదు (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-35 భక్తి రంజని 6-55 కార్యక్రమ వివరణ 7-15 సంగీత శిక్షణ (విజయవాడనుండి రిలే) 7-30 కథలు రాఘవన్ 8-15 హిం. వా. 8-30 హిందూస్థానీ సంగీతశిక్షణ.

మ॥ 11-40 ఉన్నత పాఠశాలలకు 12-10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ) 12.30 కార్మికుల కార్యక్రమం (విజయవాడనుండి రిలే) 1 మహిళాసమాజం 1-30 విస్కారి హుస్సేనీఖాన్: ఖయాల్ 2 బి పలె 2-10 ఉ. వా. 2-20 బి పలె 2-30 వాతావరణ సూచన.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 హిం. వా. 6-15 కన్నడ శ్రోతలకు 7-15 ఆదాన్ ప్రదాన్: ప్రసంగం (హిందీ) 7-30 శ్రోతలు కోరినపాటలు 8 కవిబ్రహ్మ: నాటిక 8-40 ద్వారం వెంకటస్వామినాయుడు: పద్మ లీల 9-15 ఉ. వా. 9-30 (ఢిల్లీ నుండి రిలే) 9-45 ఋతురంగశాల 11 ప్రసార సమాప్తి.

హైదరాబాదు (బి)

(60.12 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ పలె

(49.02 మీటర్లు)

8 ఎ పలె.

(42.02 మీటర్లు)

మ॥ 11-40 ఎ పలె 12-10 సంగీత మాల 12-30 ఎ పలె 2 కమలా రాఘవన్ 2-30 వాతావరణ సూచన.

(60,12 మీటర్లు)

సా॥ 6 ఎ పలె 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ఎ పలె 9-15 లోక మాన్యుని ప్రతిభ(ప్రసంగం (విజయవాడ నుండి రిలే) 9-30 ఎ పలె 11 ప్రసార సమాప్తి.

విజయవాడ

(857.1 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-35 భక్తి రంజని (హైదరాబాద్ నుండి రిలే) 6-55 ప్రసార తరంగిణి 7-15 సంగీత శిక్షణ 7-30 హైదరాబాద్ పలె 8-15 హిం. వా.

మ॥ 11-30 లలిత సంగీతం 11-40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్ నుండి రిలే) 12-10 ఘంటసాల 12-30 కార్మికుల కార్యక్రమం 1 మహిళా సమాజము (హైదరాబాద్ నుండి రిలే) 1-30 ఆలంరాజు పోతేశ్వరరావు 2-00 వాతావరణ సూచన.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 హిం. వా. 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 వార్తా చిత్రసమీక్ష 7-40 విశ్రాంతి సంగీతం 7-40 లలిత సంగీతం: బి. పద్మ 8 నాటిక (హైదరాబాద్ నుండి రిలే) 8-30 వాద్యబృందం 9 15 లోకమాన్యుని ప్రతిభ ప్రసంగం 9-30 (ఢిల్లీ నుండి రిలే) 9-45 (హైదరాబాద్ నుండి రిలే) 11 ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళగానం 6-50 సుప్రభాతం 6-55 భక్తి రంజని (హైదరాబాద్ నుండి రిలే) 7-15 సంగీత శిక్షణ 7-30 హైదరాబాద్ పలె 8-15 హిం. వా.

మ॥ 11-30 లలిత సంగీతం 11-40 ఉన్నత పాఠశాలలకు (తిరుచ్చినుండి రిలే) 12-10 ఘంటసాల 12-30 కార్మికుల కార్యక్రమం 1 మహిళా సమాజము (హైదరాబాద్ నుండి రిలే) 1-30 ఆలంరాజు పోతేశ్వరరావు 2-00 వాతావరణ సూచన.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 హిం. వా. 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 వార్తా చిత్రసమీక్ష 7-40 విశ్రాంతి సంగీతం 7-40 లలిత సంగీతం: బి. పద్మ 8 నాటిక (హైదరాబాద్ నుండి రిలే) 8-30 వాద్యబృందం 9 15 లోకమాన్యుని ప్రతిభ ప్రసంగం 9-30 (ఢిల్లీ నుండి రిలే) 9-45 (హైదరాబాద్ నుండి రిలే) 11 ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)

(211.8, 60 98 మీటర్లు)

ఉ॥ 6-45ఎ పలె, 7-15వాద్యగోష్ఠి 7-30 ఎ పలె,

(211.8, 49.80 మీటర్లు)

మ॥ 12-00 కార్మికుల కార్యక్రమం 12-30 ఎ పలె, 1-00 కదంబం, 1-40 గీతిమంజరి, 2-00 మధురగీతం, 2 10 ఎ పలె,

(211.3, 60.98 మీటర్లు)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం, 5-50 స్థానిక ప్రకటనలు (ఆంగ్లం) 6-05 ఎ పలె, 6-15 కార్యక్రమ వివరణ (తమిళం) 6-20 కదంబం, 7-15 బృందవాద్యం, 7-30 సంగీతమాల, 7-45 మహారాజకవులు-శ్రీ కృష్ణదేవరాయలు: ప్రసంగం, 8 00 కవిబ్రహ్మ: నాటిక (హైదరాబాద్ నుండి రిలే) 8-30 ఎ పలె 9 15 ఆంగ్ల ప్రసంగం, 9 30 (ఢిల్లీ నుండి రిలే) 9-45 పాశ్చాత్య సంగీతం, 10-30 ప్రసార సమాప్తి.

బంగారు మార్కెట్

హైదరాబాద్

హైదరాబాద్, జూలై 30: శ్రీమతులు రాఘవులుగారి చంద్రయ్య వెండి బంగారం వర్తకులు, సిద్ధియాంబర్‌బజార్, హైదరాబాదు, ఫోన్ నంబరు 4890

1. బంగారం	125 50
2. ఆరోస్ వీవుల	127.75
3. నవరసు	98 00
4. వెండి 100 తులాలు	210 00
5. వెండి చిల్లర తులం	2 18

బొంబాయి మార్కెట్

బొంబాయి, జూలై 30:

వెండి రెడి	రు. 212 10
బంగారం రెడి	రు. 125 50
నవరత్న	రు. 98 00

మద్రాసు

మద్రాసు, జూలై 30:

నవరసు (8 గ్రాములు	రు. 99 00
మైసూరు బంగారం (10 గ్రాములు)	రు. 128 20
మూసా బంగారం (10 గ్రాములు	రు. 126 25
వెండి దిమ్మెలు రెడ్డి (1 కిలో గ్రాం)	రు. 217 50
వెండి చిల్లర ధర 10 గ్రాములు	రు. 2.25
వేరుశెనగ నూనె మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా పన్నే పెర్లర్ 3 యస్. యం పి. రెడి	రు. 182.00
326.80 కిలోగ్రాం తిరువత్తూరు (80 కిలోగ్రాం)	రు. 150 00
వేరుశనగకాయలు (మేలురకంవంట) మేనివంట (16.5 కిలోగ్రాం)	71.00
క్వింట్ యం. యస్.	రు. 47—50
ఆరోస్	రు. 46—50
రబా	రు. 46—50
చక్కెర 100 కి. గ్రాములు బస్తా రు.	
పారి	113-81

పంక్ చేతన 9 భక్తి పాటలు 9-30 ఇళ్లలోలం: వాద్యచిత్రం 9-45 బి మాణిక్యం నాదస్వరం 10-80 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి)

(211.8, 60 98 మీటర్లు)

మ॥ 12-00 కార్మికుల కార్యక్రమం 12-30 ఎ పలె, 1-00 కదంబం, 1-40 గీతిమంజరి, 2-00 మధురగీతం, 2 10 ఎ పలె,

(211.3, 60.98 మీటర్లు)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం, 5-50 స్థానిక ప్రకటనలు (ఆంగ్లం) 6-05 ఎ పలె, 6-15 కార్యక్రమ వివరణ (తమిళం) 6-20 కదంబం, 7-15 బృందవాద్యం, 7-30 సంగీతమాల, 7-45 మహారాజకవులు-శ్రీ కృష్ణదేవరాయలు: ప్రసంగం, 8 00 కవిబ్రహ్మ: నాటిక (హైదరాబాద్ నుండి రిలే) 8-30 ఎ పలె 9 15 ఆంగ్ల ప్రసంగం, 9 30 (ఢిల్లీ నుండి రిలే) 9-45 పాశ్చాత్య సంగీతం, 10-30 ప్రసార సమాప్తి.

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు నెం: 32/CN/1962 Dated 28-7-62

చీఫ్ ఇంజనీర్/కన్‌స్ట్రక్షన్, దక్షిణ రైల్వే, ఎగ్మూరు, మద్రాసు-8 వారు, యీ క్రింద తెలిపిన పనులకు వేరువేరుగా సీలుచేసిన టెండరు ఆయా తరిగి రోజుగా తెలిపిన తేదీలలో మధ్యాహ్నం 1 గంటవరకు అందుకొనెదరు.

పనుల నెం.	పనిపేరు	పనియొక్క సుమారు కొలుపు విలువ	ఎర్నెస్టు మొత్తము	టెండరు ఫారం అరేరు	పని పూర్తి చేయవలసిన కాలము	టెండరు ఫారం జారీకి ఆఖరు తేది	ఎర్నెస్టు మొత్తము డిపాజిటుకు ఆఖరు తేది	టెండర్లు అందు కొనుటకు ఆఖరు తేది	టెండర్లు తెరువబడు తేదీ
		రూ	రూ	రూ					
1.	పరమటికోస్తా రైల్వే లైను — కావేరి మరియు ఈరోడ్ మధ్యగల రైలుమార్గమును జంటమార్గము చేయుట టెండరు నోటీసు నెం. 31/CN/1962 లోని IIIవ అయిటెము (ఎ) నుండి(జి) వరకు యీ ప్రకటనద్వారా రద్దయింది								
2.	పడమటికోస్తా రైల్వే లైను — జేనిక్ పేట మరియు తిన్నపట్టి మధ్యగల రైలుమార్గమును జంటమార్గము చేయుట — ఆఖరుదఫా కంకర చేయుటకు రాతి కంకర సప్లయిచేయుట	80,000	2,000	10/-	అరు నెలలు	20-8-62	20-8-62	24-8-62	24-8-62
3.	సేలం-బెంగుళూరు రైల్వే నిర్మాణము: పీమలూరు మరియు కిరబల్లి మధ్య కి4,200 మరియు 80,700 కెయిలేజి మధ్య 21, 24 నుండి 28 కెంబర్లుగల పెద్ద, చిన్న వంతెనల కట్టుటకు కావలసిన గ్రానైట్ రాతికంకర, ఇసుక, పరుపుదుంగల్లు, పరుపుపనులకు వగైరాలకు సప్లయి చేయుట	74,500	1,863	10/-	వ్వాలుగు నెలలు	20 8-62	20-8-62	24-8-62	24-8-62
4.	పెరంబూరు క్యారేజిపర్కు అభివృద్ధి-వాకన్ పెయింటింగ్ షెడ్ పొడిగించు విభాగపు అభివృద్ధి పనులు — కట్టడపు సామగ్రి సప్లయి చేయుట	72,800	1,820	10/-	ఆరు నెలలు	20-8-62	20-8-62	24-8-62	24-8-62
5.	తలమంచి మరియు మనుబోలు మధ్యగల రైలుమార్గమును జంటమార్గము చేయుట పడుగుపాడు మరియు కొడవలూరు మధ్య(ప్రారంభపు కంకర పనులకై)గట్టి రాతి మొరము కంకర సప్లయి చేయుట	56,500	1,413	10/-	మూడు నెలలు	20 8-62	20 8-62	24-8-62	24-8-62
6.	167" పిలో టేపుగల 12 లారీలకు డైరెక్షన్ కాయిల్ మరియు బాడీకట్టుట	45,000	1,125	10/-	నాలుగు నెలలు	16-8-62	16-8-62	20-8-62	20-8 (2
7.	మునుమూరు మరియు తెట్టు మధ్య రైలుమార్గమును జంట మార్గము చేయుట — కావలి మరియు చేవూరుమధ్య (ప్రారంభపు కంకర పనులకై) గట్టికాయి, మొరం కంకర సప్లయి చేయుట	40,300	1,008	10/-	మూడు నెలలు	13-8-62	13-8 62	18 8-62	18-8-62

పైన తెలిపిన విధముగా ధరావత్తు సొమ్మును ముందుగా చీఫ్ క్యాషియర్, దక్షిణ రైల్వే, ఎగ్మూరు, మద్రాసు-3 వారికి, ఆయా పనికి ఎదురుగా తెలిపిన తేదీలలో మ॥ 12 గంటలలోగా చెల్లించి, పొందిన రశీదును తప్పక టెండరుకు జతపర్చి పంపవలెను.

టెండర్లు ఆయా పనికి యెదురుగా తెలిపిన తేదీలలో మ॥ 3 గంటలకు తెరవబడును.

ప్రతి టెండరుతోటు ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు తప్పక జతపర్చి పంపవలెను. ఇదివరకే పంపియున్నట్లో యే పనికై అది పంపబడియున్నదో వివరముగా తెలియపర్చవలెను.

ఇతర వివరములు, టెండరు ఫారములు కావలసినవారు, చీఫ్ ఇంజనీర్/కన్‌స్ట్రక్షన్ దక్షిణ రైల్వే, ఎగ్మూరు, మద్రాసు-8 వారివద్దనుండి ఆయా పనులకు యెదురుగా తెలిపిన తేదీల మ॥ 12 గంటలకు ముందుగా, సదరు ఫారము ఒకటికు (క్రింద రు. 10/- లు చీఫ్ క్యాషియర్, దక్షిణరైల్వే, పార్కు టౌను, మద్రాసు-3 వారికిగాని లేక దక్షిణ రైల్వేమీద మరి యే స్టేషన్‌మాస్టరుకుగాని చెల్లించి పొందిన రశీదును దాఖలుచేసి పొందవలెను. ఈ ఫారములు యితరులకు సూర్పుకూడదు. వీనికై చెల్

'దుబారా తగ్గించాలి'

రాష్ట్రపతి హెచ్చరిక

హైదరాబాద్, జూలై 29: "సాధన సంపత్తి పరిమితముగా వుంటూ జీవనాభివృద్ధిరోసము ఎక్కువగా విదేశాలనుండి దిగుమతి అవటవలనే వస్తున్నందున సర్వ విధములైన దుబారాను తగ్గించి అసమర్థతను తొలగించడము అవసరమని రాష్ట్రపతి రాధాకృష్ణ నేడు ఇక్కడ చెప్పారు.

స్టేటు బ్యాంకు ఆఫ్ ఇండియా కొత్తగా కట్టిన కార్యాలయ భవనాన్ని ప్రారంభించేటప్పుడు వారి సభలో మాటాడుతూ ప్రజాద్రవ్య నిర్వహణను పవిత్ర కార్యముగా భావించాలని రాష్ట్రపతి అన్నారు. ప్రతిదిమ్మడీ కార్మికులు, పారిశ్రామిక ప్రజలు రక్తము ధారపోసి సంపాదించినదనే విషయాన్ని గమనించాలన్నారు.

"వ్యక్తి లో నీతినిజాయితీని పెంపొందించాలి. అనేకమంది వ్యక్తులద్వారా పేరు ప్రతిష్ఠలను పొందవచ్చునని, ధనమును ఆర్జించవచ్చునని అనుకునే వారు వున్నారు. అలాంటి వారిని స్వార్థపరులుగా పరిగణించాలి. అభివృద్ధికి సమర్థత, నిజాయితీకూడా అవసరము. బ్యాంకులలో పనిచేసేవారుదురాశను పారద్రోసి నివారించాలి. బ్యాంకులు బాలూచి వ్యవహారాలకు దిగితే దేశానికి ముప్పు తిలుగుతుంది" అని రాష్ట్రపతి అన్నారు.

రాష్ట్రపతికి, కళాశాల విద్యార్థిని చేసే తెలుగులో గీతముతో స్వాగతము చెప్పబడింది. ప్రిన్సిపాల్ శ్రీ కె. యం. పంజప్ప స్వాగతము ఇచ్చారు.

నిజాం నవాబు ఇటీవల రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌ను దర్శించారు. రాష్ట్రపతిగారు కింగ్‌కోఠీ భవనానికి వెళ్ళి ఒక గంటసేపు నిజాంతో కలుసుకున్నారు.

120 లీటర్ల 'గుడుమ్బా' స్వాధీనం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 29: ఇక్కడ 16 మైళ్ల దూరంలో వున్న కొండ ప్రాంత గ్రామంలో జానక్ రామ్‌పడా అనేచోట ఎక్సైజు పోలీసుదళం దాడి చేసి సుమారు 120 లీటర్ల "గుడుమ్బా" అనే కెరటు తయారుకలను స్వాధీనం చేసుకున్నారు. 50 వేల లీటర్ల బెల్లపు రేటుకు నాశనం చేశారు. ఈ ప్రాంతం కాగా కొండలమధ్య వున్నది. పోలీసులు తమ వాహనాలు అప్పుడప్పుడు సాయుధులై వెళుతుంటారు. అంచేతనే ఈసారి పోలీసులు సాయుధ పోలీసుల రూపంలో వెళ్లి యీ దాడి చేశారు.

కైరోపై డమాస్కస్ ఆరోపణ

డమాస్కస్, జూలై 29: సంయుక్త అరబ్ రిపబ్లిక్‌ను బలపరచేవారు సిరియా ప్రభుత్వాన్ని కూలద్రోయడానికై చేసిన కుట్రను విఫలంచేసినట్లు సిరియా నేడు ఆరోపించింది.

సిరియాలో విద్రోహకరచర్యలు సాగించేందుకై తాలిఫియన్ నాకలలో బీ-హూట్‌ను ఆయుధాలు, మందుగుండు చేరవేసినట్లు దేశీయాంగ మంత్రి శ్రీ అతాసీ అబ్దుల్ కరీం ఆరోపించారు.

సిరియా ప్రజలపై సర్వాధిపత్యం కలిగించే కృష్ణ సంయుక్త అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ షాషర్‌కు మిక్కుటముగా వున్నదని, విద్రోహకర విధ్వంసకర చర్యల ద్వారా సిరియా కైరో కాళ్ళపై పడేటట్లు చెయ్యడమే ఆయన కాంక్షితమని సిరియా ప్రధాని డాక్టర్ అజీజ్ ఎల్ అజ్మా గతరాత్రి ఆరోపించారు.

గురువారంనాటికి ఆల్జీర్స్‌లో రాజకీయమండలి స్థాపన

పార్లమెంటు సభ్యులలో అత్యధికుల సముఖత: సెప్టెంబర్‌లో ఎన్నికలు జరిగే అవకాశం

పారిస్, జూలై 30:

ఆల్జీరియా పార్లమెంటులోని 72 మంది సభ్యులలో దాదాపు 48 మంది; తిరుగుబాటు నాయకుడు శ్రీ బెన్ బెల్లా నియమించిన రాజకీయమండలి ఆల్జీర్స్‌నుంచి కార్యక్రమ నిర్వహణకు ఉపక్రమించే యత్నాలను బలపరుస్తున్నట్లు బెన్ బెల్లా ముఖ్యఅనుచరుడైన శ్రీ మహమ్మద్ ఖిధర్ గతరాత్రి యిక్కడ వెల్లడించారు.

పత్రికా రచయితలతో శ్రీ ఖాదిర్ పిచ్చాపాటి జరుపుతూ ఏడుగురు సభ్యులకల రాజకీయమండలి పార్లమెంటుకు బ్యాధ్యతవహించి వ్యవహరిస్తుందని, వచ్చే గురు, శుక్రవారాలలో అది ఆల్జీర్స్‌లో సెలకొల్పబడుతుందని చెల్లడించారు.

జాతీయ విమోచనసంస్థ (నేషనల్ లిబరేషన్ ఫ్రంట్) వున్నంతకాలమూ-బహుశా ఆరునెలలపాటు - రాజకీయ మండలి వుంటుందని, పార్టీ సెలకొల్పడం, ఎన్నికలు నిర్వహించడం, పార్లమెంటు నిర్మాణానికి ఏర్పాట్లు చెయ్యడమనే త్రివిధ కార్యాలకు అది నిర్వహిస్తుందని చెల్లడించారు.

ఆల్జీరియా పార్లమెంటు సభ్యులతో సంభాషించేందుకై తాను ఫ్రాన్సు వచ్చానని వారును తమ తమ బాధ్యతలను నిర్వహించక తప్పదని, పార్లమెంటు సమావేశం ఏర్పాటు చెయ్యడము నేటి సాధ్యపడదని విశదపరిచారు.

"పరిస్థితులు మారినవి. పూర్వ పరిస్థితులే కొనసాగితే విపరిణామాలు తప్పవు. వివాదాల పరిష్కారానికి బలప్రయోగం జరగబోదంటూ గతివారం క్లెమ్సెన్‌లో ఏర్పాటయిన రాజకీయ మండలి ఎట్టి పరతులకు తలవొగదని వొగితే ఇక అధికారమేముంటుందని అన్నారు. తాము కోరుతున్నదల్లా ఏకాభిప్రాయం, సమరవంతంగా అధికారనిర్వహణాలని చెప్పారు.

శ్రీ ఖాదిర్ మొన్న ఆల్జీర్స్‌లో బెన్ బెల్లా వ్యతిరేకులతో సంభాషణలు జరిపారు. మొదట అనుకొన్నట్లు ఆగస్టు 12న ఎన్నికలు నిర్వహించడం సాధ్యపడదన్నారు. సెప్టెంబర్ మొదటి వారంలోగా ఎన్నికల నిర్వహణ పీలుపడదని చెప్పారు.

ఆల్జీర్స్‌లో యుద్ధస్థితి

ఆల్జీర్స్, జూలై 30: స్థానిక పౌనులు అధిపత్యంలోవున్న కొన్ని ముఖ్య కేంద్రాలను కాల్పవిల్లయారంగ "గెరిలా లు" నిన్న తమ ఆధీనంక్రిందకు తెచ్చుకొన్నారు. వీరు యుద్ధానికి సర్వసన్నద్ధులై వున్నారు.

ఆల్జీర్స్ ప్రధాన రహదారులపైన్నే వీధులలో కిటికీలు అమర్చబడినవి. భవనాల ముందువసారాలలో మరకుపాకులు సెలకొల్పారు.

ఇంతవరకు కాల్పవిల్లయాపటాలం బెన్ బెల్లా - బెన్ ఖేద్దా మధ్య విభేదాలలో ఏటూ కలుగజేసుకొనలేదు.

ఇప్పుడు వీరు కొన్ని కేంద్రాలపై ఆధిపత్యం వహించడం వారి ప్రాబల్యానికి నిదర్శనమని పరిశీలకులు అంటున్నారు.

విల్లయా కాల్పవటాలం రేడియో కేంద్రాన్ని వశపరచుకొని శాంతిభద్రతలకై తాము చర్యలు తీసుకొంటున్నట్లు రేడియోలో ప్రకటించింది. వీరి రాక ముస్లింపేటల ప్రజలకు హర్షదాయకమైనది.

రాజకీయ ప్రతిష్టంభన తొలగినట్లే

బెన్ బెల్లా వెల్లడి

పారిస్, జూలై 29: తమకు సంబంధించినంతవరకు ఆల్జీరియా రాజకీయ రంగంలో విషయపరిస్థితి తొలగించబడినట్లేనని తిరుగుబాటు నాయకుడు శ్రీ బెన్ బెల్లా నేడిక్కడ నిలేఖరుల గోష్ఠిలో చెల్లడించారు.

ఆల్జీర్స్ రాజకీయమండలి స్థాపన జరుగగానే అది రాజకీయసైనిక, యంత్రాంగాన్ని పటిష్టంచెయ్యడానికి కృషి చెయ్యగలదని తెలియజేశారు కూడా.

తూర్పు ఆల్జీరియాలో కల్లోలపరిస్థితి ఏర్పడినట్లు టిజీజీ చెలోని బోల్డా వ్యక్తి లేకులు ప్రకటించారు.

ఆల్జీరియా జాయకులమధ్య రాజకీయ సాగించిన కృషిని మెచ్చుకొంటూ సంయుక్త అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ షాషర్‌కు ఆల్జీరియా తాత్కాలిక ప్రభుత్వప్రధాని ఒక సందేశం పంపినట్లు కైరోనులు వార్త అందింది.

నిజాంతో రాష్ట్రపతి సమావేశం

హైదరాబాదు, జూలై 30: రాష్ట్రపతి రాధాకృష్ణన్ ఈ ఉదయం కింగ్‌కోఠీ రాజప్రసాదానికి వెళ్లి నిజాం ప్రభువును కలుసుకున్నారు. రాష్ట్రపతి అక్కడ పావుగంట ఉన్నారు.

జూలై 26 న నిజాం, రాష్ట్రపతిని సందర్శించిన సంగతి తెలిసినదే.

డి.ఎం.కె. పార్టీ

తమిళులకు కేంద్ర మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం హెచ్చరిక

కోయంబత్తూరు, జూలై 29: స్వతంత్ర ద్రవిడనాడుకోసం ద్రవిడ మున్నేట్ర కజగం చేస్తున్న ఆందోళన కొనితెచ్చే ప్రమాదంగూర్చి నేడు కేంద్ర పుక్కు, భారీ పరిశ్రమలమంత్రి, శ్రీ సి. సుబ్రహ్మణ్యం ప్రజలను హెచ్చరించారు.

ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ వారు ప్రస్తుత సమయంలో దేశ సత్వేరాభివృద్ధికి సమైక్యత అత్యంతావసరమని పుట్టిర, దక్షిణ దేశాలు ఎక్కడికక్కడ విడిపోతే అభివృద్ధిని సాధించలేమని వారు తెల్పారు.

ద్రవిడనాడు స్థాపన అనేది కేవలం కలలు మాత్రమేనని అది తరతరాలకు కూడా సాధ్యపడదని వారన్నారు. డి. ఎం. కె. ద్రవిడనాడు కావాలని పట్టుబట్టినా పొరుగురాష్ట్రాలు ఆంధ్ర మైసూర్, కేరళ ప్రజలు అందుకు సుముఖతగా లేరని వారు విన్నవించారు.

తమ పదవికాలంలో దక్షిణ భారతంలో పుక్కు కర్మాగారం తీవ్ర పెద్దపరిశ్రమలను ఏర్పాటు చేయాలనేది తమ ఏకైక లక్ష్యమని అందుకు ప్రజలు తమ సహకారాన్ని అందించాలని వారు అభ్యర్థించారు.

డి. ఎం. కె. తప్ప మరేపార్టీ దేశ విభజనను కోరటంలేదని రాసున్న పురపాలక సంఘం ఎన్నికల్లో తమిళులు డి. ఎం. కె. పార్టీకి వోటుచేస్తే విషమ పరిణామాలను ఎదుర్కోవలసి వుంటుందని శ్రీ సుబ్రహ్మణ్యం హెచ్చరించారు.

డి. ఎం. కె. చేస్తున్నటువంటి ఆందోళనను అణచటానికి అవసరమైనప్పుడు భారతప్రభుత్వం తీసుకర్య తీసుకుంటుందని ప్రజలు ప్రభుత్వానికి తమ సంపూర్ణ సహకారాన్నివ్వాలని వారు విజ్ఞప్తిచేశారు.

అమెరికాలో మోర రైలు ప్రమాదం

23 మంది మృతి: 116 గురికి గాయాలు

హారిస్‌బర్గ్ (పెన్సిల్వేనియా), జూలై 29 ఫిలడెల్ఫియాలో జరిగే బేస్‌బాల్ మ్యాచ్ చూడబోయే ప్రయాణీకులతో నిండివున్న ఒక రైలు బండి నిన్న ఈ సమీపంలో ప్రమాదానికి లోనైంది. 23 మంది చనిపోయారు. 116 గురికి గాయాలయాయి.

ఈ బండి గంటకు 70 మైళ్ళ వేగంతో ఒక బ్రిడ్జి మీదుగా పోతూవుండగా, వేనుకవైపున వున్న రెండు పెట్టెలు అమాంతంగా పట్టాలుతప్పి పోయాయి. వాటిలో మూడు 25 అడుగులు క్రిందవున్న నదిలో పడ్డాయి.

ప్రమాదానికి లోనైనవారి హాహాకారాలు వింటుంటే గుండెలు అదిరిపోయాయని పోలీసులు అన్నారు. అమెరికాలో జాలు గేండ్ల ఈ మధ్య ఇంత ఘోరమైన ప్రమాదం జరగలేదు.

కారులకు కొయ్య బాడీలు

విదేశీ ద్రవ్యవ్యయం ఆపేందుకు టి.టి.కె. చిట్కా

న్యూఢిల్లీ, జూలై 29: వివిధ పరిశ్రమలూ, ప్రభుత్వశాఖలూ విదేశీద్రవ్యాన్ని విపరీతంగ వ్యయంచేస్తున్నాయనీ, దీనిని అరికట్టేందుకు దృఢమైన చర్యలు అవసరమనీ పార్టీ పోలియోలేని మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ప్రధాని శ్రీ నెహ్రూకు వ్రాశారట.

ఈ సందర్భంలో శ్రీ కృష్ణమాచారి ప్రధానికి కొన్ని సూచనలు కూడా చేసినట్లు తెలిసింది. వాటిలో ఒకటి ఇది. మనదేశంలో తయారుచేసే కారులకు ఉక్కుతో చేసిన బాడీలను దిగుమతి చేస్తున్నారు. ఇంగువల్ల కోట్లాది విదేశీద్రవ్యం హరించిపోతోంది. ఇట్లాకాక, కారుల బాడీలను మనదేశంలో నే కొయ్యతో చేయిస్తే, ఈ ఖర్చు అంతా తగ్గిపోతుంది. పైగా కారుల ధరలు కూడా తగ్గుతాయి. కొయ్యతో చేసిన బాడీలు ఆకర్షణీయంగా వుంటాయి.

10 మంది విద్యార్థుల దుర్మరణానికి హేతువు

కత్తిపాలపొడి ఉదంతం వివరాలు

తురకపేశ్వర్, జూలై 29: గంజాం జిల్లాలోని పెద్దభోలి గ్రామంలో జూలై 26 న పాలపొడితో తయారు చేసిన పాలుత్రాగిన 25 మంది ప్రాథమిక పాఠశాల విద్యార్థులు అస్వస్థతపాలయ్యారు వారిలో 10 మంది మరణించారు. మిగతావారు ఆస్పత్రిలో కోలుకుంటున్నట్లు ఇటవలికి చేరిన అధికార్థ వార్త తెలియజేసింది.

ఈ పాలపొడిని సమాజసంక్షేమశాఖ పరఫరా చేసిందని సమీపపరిధిలోని బురదసీటిలో పుపాధ్యాయుడు పాలు తయారుచేసి పిల్లలకిచ్చారని ఈ పాలు త్రాగినవెంటనే పిల్లలకు వాంతులు, జగట విరోచనాలు పట్టుకున్నాయని తెలుస్తున్నది. ఈ విషయాలను పరిస్థితి ఆరోగ్యమంత్రి శ్రీ పి. వి. జగన్నాథ్ రావ్ పి.టి.వి. విలేఖరికి చెల్లడి చేశారు.

మిగతా పాలపొడిని రసాయనిక పరీక్షలకోసం పంపించారు.

విమర్శకునికి గాయకి చెంపపెట్టు

బ్రిస్బేన్, జూలై 30: దక్షిణ అమెరికన్ గాయకి, శ్రీమతి ఆవారాక్వాల్ పక్కే కోపంతో చెంపకాయలు పెట్టిన విధంగానే ఇతర గాయకులు కూడా ప్రవర్తించటం ప్రారంభిస్తే ఇకపై ఆస్ట్రేలియా సంగీత విమర్శకులు పోలీసు రక్షణను కోరవలసి వుంటుంది.

ఇటవల ఒక నాటక ప్రదర్శనం జరుగుతూవుండగా విశ్రాంతి సమయంలో ఆమె ఒక ఏకాంత గదిలోకి వెళ్ళి సంగీత విమర్శకుడు, డా. విలియమ్ లవ్‌లాక్ నురమ్మని పిలవనంపింది. అతడు ఒక వార్తాపత్రికలో ఆమె పాట బాగుండలేదని విమర్శించాడు.

డా. లవ్‌లాక్ గదిలో నిలేరాగానే ఆమె కోపంతో తలుపులకు గడియపెట్టి కోటికి వచ్చినట్లల్లా తిడుతూ ఆ చెంపా ఈ చెంపా వాయగొట్టింది. ఈ సంఘటన జరిగినతర్వాత ఆమె, ఆమె భర్త నాటకమందిరాన్ని వదిలి వెళ్ళారు.

జాతీయ గీతానికి అనువాదాలు

పంజాబ్ ప్రభుత్వ చర్య

ఛండీగర్, జూలై 28:—జాతీయ గీతాన్ని తేలిక హిందీ, పంజాబీ, ఉర్దూ భాషల్లోకి అనువదింపజేసి ఆ అనువాద గీతాల ప్రతులను రాష్ట్రంలోని పాఠశాలలకు పంచిపెట్టాలని పంజాబ్ ప్రభుత్వం నిర్ణయించుకున్నది.

రాష్ట్రంలోని పాఠశాలలు జాతీయ గీతాలాపనతో దినచర్యకు ప్రారంభించాలని ఇదివరలో సూచించారు.

నెహ్రూకారుకు అడ్డం పోయినవ్యక్తి అరెస్టు

కలకత్తాలో సంఘటన

కలకత్తా, జూలై 30: దండంవిమానాశ్రయంలో ఈ ఉదయం ఒక యువకుణ్ణి పోలీసులు అరెస్టుచేశారు.

అతను ప్రధానమంత్రి కారుపై దూకడానికి ప్రయత్నించాడని పోలీసులు అంటున్నారు. అలాంటిదేమీ లేదని, ప్రధానమంత్రి దర్శనం బాగా అయ్యేందుకని రోడ్డుదాటాడని అతను పోలీసులకు చెప్పాడు.

ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ రాజధాని నుంచి విమానాశ్రయానికి వెడుతుండగా జరిగింది.

దక్షిణ రైల్వే

విజయవాడ డివిజన్, టెండరు నోటీసు నెం. 68

డివిజనల్ సూపరింటెండెంట్, దక్షిణరైల్వే, విజయవాడవారు ఈక్రింద తెలిపిన పనులకు సీలుచేసిన టెండర్లను పంపగోరుచున్నారు.

వరుస నెం.	పని పేరు	పనియొక్క సుమారు విలువ	టెండరు చెల్లించవలసిన ధరావతు సొమ్ము
		రు.	రు.
1.	విజయవాడ-టి.సి.సి. ఫెన్సింగ్ తయారుచేయుటకు మరియు సరఫరా చేయుటకు	24,450	611
2	ఎలావూరు — నిర్మాయ ప్రకారము 80 బండ్లను వుంచుటకు ఆదనముగా లూప్	54,620	1,366
3.	112 యూనిట్లు I టైపు మేడయిర్లకు విజయవాడ ఆఫ్ అవరణలోను, 59 యూనిట్ల I టైపు మేడ ఇళ్లకు సత్యనారాయణపురం అవరణములో నీరు మరియు మురికి కాలవల సౌకర్యాలు చేయుట	65,888	1,647
4.	విజయవాడ — లోకోషెడ్ అవరణలో 50,000 గాలన్లు కెపాసిటీగల రెండు ఆర్.సి.సి. హైలెవల్ టాంకులు కట్టుట	96,000	2,400
5.	విజయవాడ రైల్వే ఆసుపత్రి ఆపరేషన్ థియేటరులో మరియు స్పెషల్ వార్డులలో ఎయిర్ కండిషనింగుకై ఫ్లడ్ తలుపులు, కిటికీలు మరియు సీలింగు మొదలు చేయుట	12,000	300

గమనిక:

(1) టెండరు ఫారములు జారీచేయుటకు ఆఖరు తేది: మా॥ 3 గంటలు. — 17-8-62

(2) డివిజనల్ చీఫ్‌మాస్టర్, దక్షిణరైల్వే, విజయవాడ, లేక చీఫ్ క్యాషియర్, దక్షిణరైల్వే, మద్రాసు వారికి ధరావతు సొమ్ము చెల్లించుటకు ఆఖరు తేది: మా॥ 12 గంటలు — 18-8-62

(3) టెండర్లు అందుకొనబడు ఆఖరుతేది: మా॥12గంటలు — 20-8-62

(4) టెండర్లు తెరవబడు తేది: మా॥ 2 గంటలు — 20-8-62

టెండరు ఫారం ఖరీదు క్రింద రు. 10/- డివిజనల్ చీఫ్‌మాస్టర్ -దక్షిణ రైల్వే, విజయవాడ వారికి లేక యీ రైల్వేకు చెందిన యే స్టేషన్‌మాస్టరుకైన చెల్లించి, పొందిన రశీదును డివిజనల్ సూపరింటెండెంటు (వర్క్స్) దక్షిణ రైల్వే, విజయవాడవారి ఆఫీసులో దాఖలుచేసి టెండరు ఫారములు పొందవచ్చును. (టెండరుఫారములు మూర్చుకొనుటకు వీలులేదు.) టెండరు ఫారములకు చెల్లించిన సొమ్ము యే స్థితిలోకూడా వాపసుచేయబడదు. ఇతర వివరములు టెండరు ఫారములో చూచి తెలిసికొనవచ్చును.

తొలిరోజు తిరగనీయకుండా బాధించే పోడి

దగ్గుకు

త్వరితమైన, నిశ్చయమైన గృహస్థ నివారిణి

Alembic డైకోడిన్

తెర్వ్ వసాకా

CTV-1268 EVERSIT

మిల్క్ ఆఫ్ మెగ్నీసియా అంటే ఏమిటి?

"అది మెగ్నీసియం హైడ్రాక్సైడ్ యొక్క ఎమల్షన్—పిత్తమును అరికట్టి, విరోచనకారిగా పనిచేసి, సకల విధములగు గ్యాస్ట్రిక్ పరిస్థితులను మాన్పుటకు విరివిగా వాడబడుచున్న పదార్థము.

మిల్క్ ఆఫ్ మెగ్నీసియాకు మెగ్నీసియం హైడ్రాక్సైడ్ మిక్చరు బి. పి., మెగ్నీసియా మాగ్మా యూ. ఎస్. పి., క్రీం ఆఫ్ మెగ్నీసియా బి. పి., మొదలగు పేర్లు గూడా ఉపయోగిస్తారు. దానికి ఏపేరు పెట్టినా, అసలు పదార్థము ఒక్కటే. ఎల్లరు అంగీకరించే ఫార్మాకోపియాలో విధించిన కఠిన సూత్రాలను, ప్రమాణాలను అనుసరించియే ఇది తయారుచేయబడుతుంది. వ్యాపార నరళ కొరకు ఒక పేరు పెట్టి మిల్క్ ఆఫ్ మెగ్నీసియాను అమ్మినప్పటికీ, ఆ వస్తువు నాణ్యత ఎంతమాత్రము తగ్గుటగాని, హెచ్చుటగాని జరుగదు. దానిని తయారుచేయువారిని గుర్తించుటకు మాత్రమే ఆ పేరు వచికొన్నుంది.

కాని, వారుకిదారుని మనస్తత్వము ప్రకారము ఈ వ్యాపార నామము వకు ముఖ్యత ఏర్పడుతుంది. ఏమంటే, ఎల్లరు మంచిదిగా ఎరిగిన పేరు దానిని తయారుచేయువారి నిజాయితీని గూర్చి వాడుకదారునికి వలసిన హామీ నిస్తుంది. అందువలననే లెక్కకు మిక్కుటమగు వాడుకదార్లు ప్రతిరోజు MandH మిల్క్ ఆఫ్ మెగ్నీసియాను కొంటున్నారు. అది యునైటెడ్ స్టేట్స్ ఫార్మాకోపియాలోని సూత్రాల ననుసరించి తయారుచేయబడి, ఉత్పత్తివిధానంలో ప్రతిమెట్టు వద్ద దాని నాణ్యత కొరతపడకుండ పరీక్షింపబడి, స్వచ్ఛతలోను, పరిశుభ్రతలోను సంపూర్ణ దోషరహితముగ నుండుటయేకాక, అన్నిటికన్న మిన్నగ, తదితర MandH ఫార్మాస్యూటికల్ వస్తువులవలె ఔషధ క్షేత్రంలో ఏటైలో ఎండ్లకు పైగా గడించిన అనుభవము దీని నంటిదుండుట తటస్థించినది.

మార్టిన్ అండ్ హారిస్ ప్రైవేట్ లిమిటెడ్, మర్చెంట్ చైల్ బిల్డింగ్స్, లాల్ బజారు, కలకత్తా-1

కైరోలో యుద్ధస్థితి

కైరో, జూలై 30: స్థానిక పౌనులు అధికారులు ఆల్జీరియా రాజకీయ మండలి ఏర్పాటుకు సంతోషించారు. ఆల్జీరియా రాజకీయ మండలి ఏర్పాటుతో ఆల్జీరియా సమస్య పరిష్కారమైనట్లే అని కైరో పత్రికలు వ్యాఖ్యానించాయి.

నెల్లూరుజిల్లాలో గోపాలరెడ్డి పర్యటన

కావలి, జూలై 29: కేంద్ర సమాచారశాఖ మంత్రి డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి జి. టి. ఎక్స్‌ప్రెస్‌లో హైదరాబాద్ నుండి బిట్రగుంట వచ్చారు. వారి వెంట జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఆకాం చెంచిరెడ్డి, పరిషత్ అధ్యక్షులు శ్రీ యస్. చంద్రశేఖర రెడ్డి కూడా వచ్చారు.

ఈ మధ్యనే బిట్రగుంట స్టేషన్‌లో కావలి సమితి అధ్యక్షుడు శ్రీ బి. అయ్యపురెడ్డి, జిల్లా పరిషత్ కార్యదర్శి శ్రీ మల్లికార్జునరావు, కావలి బి. డి. ఓ. శ్రీ రామస్వామి, చినక్రాక సమితి అధ్యక్షుడు శ్రీ బి. కొండపనాయుడు స్వాగతము చెప్పారు.

బిట్రగుంటనుండి వీరు మల్లి మరుసటిలోని కావలి తడికల పరిశ్రమను చూచారు.

అక్కడనుండి కోవూరు వెళ్లి పంచాయతీ భవనమునకు ప్రారంభోత్సవము జరిపారు. పథకు పరిషత్ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖరరెడ్డి అధ్యక్షత వహించారు.

గొర్రపరంలో డాక్టర్ గోపాలరెడ్డి ప్రాథమిక పాఠశాలకు శంకుస్థాపన చేశారు. ఇక్కడ జరిగిన పథకు శ్రీ సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు.

ఎయిర్ హోస్టెస్ అపహరణ

ఢిల్లీలో 4-గురి అరెస్ట్

న్యూఢిల్లీ, జూలై 29: ఎయిర్ హోస్టెస్‌గా శిక్షణ పొందుతున్న కుమారి ప్రేమీల కపూర్ నిన్న పద్దెనిమిదేళ్ల విమానాశ్రయ ప్రాంతం నుండి తప్పించిన సందర్భంలో ఢిల్లీ పోలీసులు నేడు 4 గురు వ్యక్తులను అరెస్టు చేశారు.

19 ఏళ్ల ప్రమీలను తప్పించుటలో తడ్పుతునిచ్చి సమీపంలో ఆపి వుంచిన ఒక కారులో త్రోసివైపూర్ వైపుకు కారును పోనిచ్చారని వారిలో ఒకరిని పెళ్ళిచేసుకోవటానికి సమ్మతించే ఒకపత్రంపై సంతకం చేయమని ఆమెను కోరారని ఆమె నిరాకరించినట్లు తెల్పినదని పోలీసులు తెల్పారు.

నేటివుదయం తప్పించుకున్నారు ఆమెను ఆమెఇంటివద్ద వదిలి వెళ్లారు.

కుమారి ప్రమీలయిచ్చిన ఆధారాలతో పోలీసులు మొత్తం రోహిణిలో 4 గురిని అరెస్టుచేశారు. వారిలో కారు యజమాని డ్రైవరు కూడా వున్నారు. ఆయిదోవ్యక్తి పరారీ అయ్యాడు.

పోలీసులు కారును కూడా స్వాధీనం చేసుకున్నారు. ఇంకా దర్యాప్తు సాగిస్తున్నారు.

స్టాలిన్‌పై మరొక నిశిత విమర్శ

వ్యవసాయోత్పత్తిపై క్రుశ్చేవ్ వ్యాఖ్య

మాస్కో, జూలై 29: సామ్యవాద వ్యవస్థలో ఉత్పత్తిగురించి స్టాలిన్‌కు వక్రాలోచనలు వుండేవని శ్రీ పోలిటోట్ ప్రధాని శ్రీ నికితా క్రుశ్చేవ్ విమర్శించారు.

యూ కేన్‌లోని క్రాసెన్‌భాగ్ వద్ద ఒక జల విద్యుత్కేంద్రానికి ఆయన ప్రారంభోత్సవం జరుపుతూ సమష్టి వ్యవసాయ క్షేత్రాలను విద్యుద్ధక్తి సరఫరా కేంద్రాలను స్టాలిన్ హయాంలో కలపకపోవడంవల్ల నేటికీ యిబ్బందులు పరిష్కరించవలసి వచ్చిందన్నారు.

స్టాలిన్ విధానాలవల్ల వ్యవసాయోత్పత్తులకు కలిగిన ఆటంకాలను తొలగించి కృషి చెయ్యవలెనని ఆయన పర్యాటించారు.

ఉక్కు కర్మాగారాలకు

నాన్-ఫెర్రోస్

క్యాస్టింగ్‌లు



ఉక్కు కర్మాగారాలకు కావలసిన ప్రామాణికమైన అన్నిరకాల నాన్-ఫెర్రోస్ క్యాస్టింగ్‌లను ఇస్కో తయారుచేస్తున్నది. క్రమానుక్రమదీకంగా తయారుచేయబడుతున్నవాటిలో కొన్ని ఇవి.

మిల్‌రోల్ నెక్ బేరింగ్‌లు
కాపర్ బుష్ ప్లేటులు
కాపర్ టుయిర్స్
కాపర్ టుయిర్ కూలర్స్
కాపర్ ఇంటర్మీడియెట్ సిందర్ వాచ్
హాట్ బ్లాస్ట్ వాల్వు సీట్‌లు

IISCO

ది ఇండియన్ ఐరన్ & స్టీల్ కంపెనీ లిమిటెడ్

సేల్స్ డిపార్టుమెంటు: మార్టిన్ బర్న్ హౌస్, 12, మిషన్ రో, కలకత్తా-1.

మేనేజింగ్ ఏజంట్లు: మార్టిన్ బర్న్ లిమిటెడ్

బ్రాంచీలు: న్యూ ఢిల్లీ, బొంబాయి, కాన్పూరు, పాట్నా

విదేశాలకు ఎగుమతులు: ది బెస్ట్ ఇండియన్ ఎక్స్‌పోర్టు కంపెనీ లిమిటెడ్, మద్రాసు-2

MC-63A 78

గంటల పంచాంగం

శ్రీశుభకృన్నామసంవత్సరం ఆషాఢ బహుళ అమావాస్య 1962 సం॥ జూలై 31 మంగళవారం
మం॥ అమావాస్య సా. 5-54; పుష్యమి రా. 10-8; శేష వర్జ్యం ఉ. 6-44 తు.
శ్రావణ మాసము
శు॥ పౌర్ణమి ఆగస్టు 1 బుధవారం
బహు॥ పౌర్ణమి సా. 7-18; ఆశ్లేష రా. 12-15; వర్జ్యం వ. 12-4 ల 1-48 తు.

ఆంధ్రపత్రిక

ఒరుళేయని యొసరించిన
పకపక యప్రియము తన మనంబున తగు దా
నొరుంతన పని సేయుకునికి
పరాయణము పరమధర్మపథముం జెల్లన్
(మహాభారతము)

శుభకృన్నామసంవత్సరం ఆషాఢబహుళ అమావాస్య
మంగళవారం

భూమిశిస్తు : పరిశీలక సంఘం నివేదిక

భూమిశిస్తు బిల్లుపై పరిశీలక సంఘం నివేదికను రెవిన్యూ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి శాసనసభకుసమర్పించారు. దాని పూర్తివివరాలు ఇంకా తెలియరావడం లేదు కాని, మెట్టమాగాణి శిస్తు హెచ్చింపు విషయంలో కొన్ని మినహాయింపులు చూపించడానికి ప్రయత్నం మాత్రం జరిగినట్లు ఇంతవరకు తెలిసిన అంశాలను బట్టి విశదమవుతున్నది.

అయితే ఈ రాహితీలురాహితీలు కావని, వీటివల్ల రైతుమీద ప్రభుత్వం విధిస్తున్న భారం ఎంతమాత్రం తగ్గడం లేదని వ్యతిరేక నివేదికలు వ్రాసిన శ్రీ విశ్వనాథం, శ్రీ లచ్చన్న ప్రభృతులు అంటున్నారు. నిష్పాక్షికంగా ఈ విషయాన్ని చూసేవారికి ఎవరికైనా వీరు అంటున్నమాట నిజమేనని తోస్తుంది. ఇప్పుడు విధిస్తున్న అదనపు పన్నులవల్ల రైతుమీద పన్నుభారం ఏ విధంగా పెరుగుతుందో తమ నివేదికలో శ్రీ విశ్వనాథం చక్కగా వివరించారు. విషయం ఈ విధంగా వున్నప్పటికీ, పరిశీలక సంఘంలో మెజారిటీ సభ్యులు బిల్లులో రైతులకు అనుకూలంగా వుండేవిధంగా మార్పులు ఎందుకు చేయలేకపోయినారో అర్థంకాదు.

అంతేగాక, ఇప్పటివరకు ప్రకటితమైన సర్వనివేదికాంశాలనుబట్టి ప్రభుత్వానికే ఈ బిల్లు శాసనమైతే ఏమి జరుగుతుందో తెలియదన్లేకన్పిస్తున్నది. ఎందుచేతనంటే, భిన్నాభిప్రాయ నివేదికలను సమర్పించిన అన్ని వర్గాలవారు ప్రభుత్వం తాము అడిగిన సమాచారం సరిగా అందజేయలేదన్న ఆరోపణలు చేస్తూ వచ్చారు. ఇందుకు కారణం ప్రభుత్వం తగు సమాచారం తన దగ్గర వుంచుకొని సంఘంలోని సభ్యులకు అందజేయడం సబబు కాదు. సబబు ఏమిటంటే ప్రభుత్వానికే వారు అడిగిన ఆ విషయాలు తెలియవని, ఆ సమాచారం ప్రభుత్వంవద్ద లేదని అన్నదే.

ఇందువల్ల ఇప్పుడు ఈ భూమిశిస్తు విధింపు బిల్లు ఎంత అశాస్త్రీయంగా తయారైందో అర్థం అవుతున్నది. అందుకే బిల్లులో నిర్వచనాలు అస్పష్టంగాను, అర్థాలు విపరీతంగాను వున్నాయి. ఈ విషయాన్ని కూడా వ్యతిరేక నివేదికలను సమర్పించినవారు తమ నివేదికలలో పేర్కొన్నారు.

ఈ బిల్లును ఒక్క కాంగ్రెస్ పార్టీ తప్ప మరే ఇతరపక్షం ఆమోదిస్తున్నట్లు వ్యక్తం కావడం లేదు. మరి బిల్లును పరిశీలక సంఘానికి పంపకముందు శాసనసభలో దానిపై జరిగిన చర్చను బట్టి చూస్తే కాంగ్రెస్‌వారిలో కూడా ఏకాభిప్రాయం, ఏకలక్ష్యం వున్నట్లు కన్పించదు. చర్చకు సమాధానంగా మంత్రులు చెప్పిన సమాధానాలుకూడా బిల్లులో వున్న బలహీనతను, రాష్ట్రీయ ఆర్థికవ్యవస్థ బలహీనతను తెలియజేస్తున్నాయి. డబ్బు కావాలి కాబట్టి పన్నులు పెంచక తప్పదంటే ఆ పన్ను సమాజంలో అన్ని వర్గాలు సమంగా భరించేదిగా వుండడం అవసరం. అంతేగాని ఏ ఒక వర్గాన్నో దెబ్బతీయ చూడడం న్యాయంగాని, ధర్మంగాని కాదు.

రైతాంగం విషయంలో ప్రభుత్వం పరమ ఉదాసీనంగా వ్యవహరిస్తున్నదనడానికి ఈ బిల్లే నిదర్శనం; అంతేగాక, జరిగిన రెండు ప్రణాళికల కాలంలో ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి ఎంత అవ్యవస్థకు గురై నష్టిచిందోకూడా ఈ బిల్లువల్ల పరోక్షంగా తెలుస్తున్నది. ఈ రెండు ప్రణాళికల కాలంలోను రాష్ట్రీయ ఆర్థిక వ్యవస్థను బహుముఖాలుగా అభివృద్ధి చెందించడానికి ప్రయత్నం జరిగివుంటే ప్రభుత్వం ఇప్పుడు ఒక్క భూమిశిస్తునే ఇంతగా పెంచవలసిన పరిస్థితికి లోనుకావలసివచ్చేది కాదు. రాష్ట్రం అభివృద్ధిని గురించి సరైనఆలోచన లేనందువల్ల, రాష్ట్రీయ ఆర్థిక స్థితిలో అవ్యవస్థ ఏర్పడి భారమైన ఇట్టి పన్నులను విధించవలసిన అవసరం ఏర్పడుతున్నది.

దేశానికి స్వాతంత్ర్యం రాకముందు రైతుకు ఏమి మేలు చేస్తామని చెప్పడం జరిగిందో అదేమీ జరగలేదు; పైగా కళ్ళకు కన్పించని, అనుభవానికి రాని అభివృద్ధికోసం పన్నుల భారాన్ని భరించవలసిన స్థితి అతనికి పడుతున్నది. ముఖ్యంగా సన్నకారు రైతాంగంపై ఈ భారం అధికం కావడం మన అభివృద్ధి తీరును తెలియజేస్తున్నది. ఏ దేశంలో భూసంస్కరణలు అమలు జరిగినా అవి సన్నకారు రైతాంగ రక్షణకు అనుకూలంగా జరిగాయి. మన దేశంలో అందుకు భిన్నంగా అమలు జరుగుతున్నాయి; ఏ దేశంలోనైనా పన్నుల విషయంలో కూడా సన్నకారు రైతుకు తగినంతగా రక్షణలు కల్పించడం పరిపాటిగా వున్నది. మన రాష్ట్రంలో అటువంటివేవీ జరగడంలేదు; ప్రజాభిప్రాయాన్ని గమనించకుండా కూడా ప్రతీపమైన పన్నుల విధానం అమలు సాగుతున్నది. ఇది ప్రభుత్వానికి గాని రాష్ట్రానికిగాని ఎంతమాత్రం శ్రేయస్కరం కాదు. ఏ దేశంలో అభివృద్ధివల్ల కలిగినఫలితాలు అధిక సంఖ్యాకుల అనుభవానికి రాకుండా వుంటాయో ఆ దేశం సాధించిన అభివృద్ధి అభివృద్ధే కాదు. ఇప్పుడు ఈ పన్నులవల్ల రైతుకు అసలే ఏమీ మిగలడం లేదు; సుఖం ఏదైనా మిగిలివుంటే అది కాస్తా అంతం అయిపోతుంది; పూర్వం ఒక అప్పులవాని కోసమే రైతు కష్టిస్తూ వుండేవాడు; ఇప్పుడు ప్రభుత్వం కోసం కూడా చెమట ఓడ్చవలసివస్తుంది. ఈ పరిస్థితులలో రైతు కుటుంబానికి సుఖం ఎప్పుడో ఎక్కడో!

అమెరికా అధ్యక్షుడు శ్రీ కెనెడీ ఉపయోగంకోసం రాజకోట పారిశ్రామిక వాడకు చెందిన శిక్షణకేంద్రం ఊడ్చుకుర్చీ ఒకటి తయారుచేసి గతవారం రాయబారి శ్రీ గాల్‌బ్రేత్‌కు అందజేసింది; జాతీయ లఘుపరిశ్రమల కార్పొరేషన్ ద్వారా అందిన ఈ కుర్చీని రాయబారి కూచునిపరీక్షించిచూస్తున్న చిత్రం.

పాఠశాల విద్యార్థుల వయోనిబంధనలు మార్చేదిలేదు

శాసనసభలో ప్రశ్నలకు విద్యామంత్రి జవాబు: చర్చ వీల్లేదని స్పష్టీకరణ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, జులై 30: విద్యాశాఖమంత్రి శ్రీ పి. వి. జి. రాజు ఇవాళ శాసనసభలో శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రశ్నకు సమాధానము ఇస్తూ విద్యార్థుల వయస్సుకు సంబంధించిన నిబంధనలు లేకుండా ప్రాథమిక లేదా మాధ్యమిక పాఠశాలల్లో ఎస్. ఎస్. యల్. సి. తరగతివరకు ఆ తరగతితో సహా విద్యాభ్యాసమును అనుమతించుటకు ఎల్లాంటి ప్రతిపాదన ప్రభుత్వము ఆలోచనలో లేదన్నారు.

సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అధ్యక్షస్థానములో వున్నారు.

శ్రీ వావిలాల తెలుగులో ప్రశ్న అడుగబోగా సభాపతి ఆంగ్లములో అడుగమన్నారు.

శ్రీ వావిలాల: ఎస్. ఎస్. యల్. సి పరీక్షకు చిన్నవయస్సులో వెళ్ళగలిగిన వాళ్ళను ఎందుకు పోనివ్వరాదు?

విద్యామంత్రి: ఇదివరకే కూడదని నిర్ణయమైంది. దానినిమార్చితిర్కించము. చిన్నవాళ్లు పైతరగతులకు వెళ్లరాదని దాని అర్థము.

ప్రశ్న: అల్లాంటప్పుడు చిన్నతనములో రెండుతరగతులకు తెలివైన వారిని ప్రమోటుచేయకుండా దూడండి. వాళ్ళను క్రిందనుంచి పైకివసి అక్కడ నుంచి వాళ్ళనుపై పరీక్షకు పంపివ్వనంటే సంఘ వ్యతిరేక శక్తులలో వారు చేరుతారు.

మంత్రి: ఈ విషయమై నేను చర్చకు దిగను. మీకు ప్రశ్నానిబంధనల ప్రకారము పోతాను.

డా॥ చలపతిరావు: పట్టణాలలోపు వారు 6 వ తరగతిలో చేరరాదు అనే నిబంధన పెట్టడములో ఆంతర్యమేమిటండి?

మంత్రి: ఉద్దేశ్యము సులభమైంది. విశ్వవిద్యాలయం వారు కనీసవయస్సును నిర్ణయించారు.

శ్రీ బాలకృష్ణయ్య: అయిదవతరగతి ప్యాసయినా ఆరోతరగతిలో ప్రవేశించడానికి పరీక్షకు లేకుండా చేస్తారా?

మంత్రి: గౌరవ సభ్యుడు దీనిపంగతి పరిశీలించాలి.

శ్రీ శేషాద్రి విశ్వనాథం: తెలివి గలిగి, యోగ్యతకన్నా వయస్సుకు ఎందుకు ప్రాధాన్యము ఇచ్చారు. వాటికన్న అది ఎక్కువా?

మంత్రి: అది విశ్వవిద్యాలయము వారి నూచనలుప్రకారముజరిగినవిబంధన వృత్తి కళాశాలకోసము కూడా ఈ నిబంధనవుంది.

శ్రీ భాట్టం శ్రీరామూర్తి: ఈనిబంధనవల్ల చదువుకు ఆటంకము కలుగుతోంది గాన పరిష్కారా?

మంత్రి: ఈ విషయమై చర్చ జరగడానికి వీలులేదు. కొన్నిదేశాలలో ఎదు ఎళ్ళవరకు బడికి పంపరాదని అభిప్రాయము వుంది. ఇక్కడ 8½ వాలు గేండ్లనుంచే బడికి పంపుతారు.

శ్రీ వేమన్నగారు: కొద్దిమంది యోగ్యతాపత్రముతో ఎస్. ఎస్. యల్. సి. పరీక్షకు కూర్చోనిచ్చినట్లు పి. యు. సి.కి కూడా కూర్చోనివ్వరాదా?

మంత్రి: అది వేరే విషయం. కాదగ్గదానికి సంబంధించిన వివరాలు లేవు.

కాగిరెడ్డి: ఏడేళ్ళవరకు బడికి పంపిందని జేళాలో శిక్షతరగతులు వున్నాయి. ఇక్కడ జేవుగా?

మంత్రి: నేను సోవియట్ యూనియన్ సందర్శనే చెప్పాను. అక్కడ 7 ఏడేళ్ళవరకు తరగతులు చిన్నపిల్లలకు వున్నాయి ఇక్కడమాంటెస్సోరీపద్ధతి బళ్ళు వున్నాయి. 16 ఏళ్లలోపు ఎస్. ఎస్. యల్. సి.కి రారాదని ఇక్కడ నిబంధన.

శ్రీ వావిలాల: తెలివి లేటలు వుండటము ఒక పాపము అన్నమాట.

మంత్రి: అదిగాదు ప్రశ్న. ఆయన చెప్పేదానికి నేను బదులు చెప్పలేను.

కలుషితవాతావరణంవల్ల కాన్సర్ వ్యాధి

దక్షిణాఫ్రికా డాక్టర్ వెల్లడి

మాస్కో, జులై 29: నిన్ననిక్కడ కాన్సర్ నిర్మూలన అంతర్జాతీయ మహాసభలో దక్షిణాఫ్రికా డాక్టర్ జీయొఫ్రేహన్ సూటాడుతూ ఉబిరితిత్తులకు కాన్సర్ సోకిన కారణాలపై బ్రిటన్‌లోని రోగులపై పరిశీలనలు జరపగా వాతావరణం కలుషితమైవుండడం ఒక ముఖ్యకారణంగా పైటపడిందని అన్నారు.

ధూమపానమే కాకకలుషిత వాతావరణం కూడా ఊపిరితిత్తులలో కాన్సర్‌కు కారణమని ఆయన పేర్కొన్నారు.

ధూమపానం విశేషంగాచేసే బ్రిటిష్ పౌరులు దక్షిణాఫ్రికాకు వలసవస్తే బ్రిటన్‌లో పుంటే రాగల కాన్సర్ వ్యాధికంటె తక్కువ తీవ్రతగలవ్యాధికి గురిఅవుతారని, ఇందుకు కారణం బ్రిటన్‌లో వాతావరణం అస్వస్థ్రం పరీక్షలు దుష్ప్రభావానికి గురై వుండడమని ఆయన సూచించారు.

సమిష్టి విపణి

బ్రసెల్స్, జులై 28: కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ వ్యవసాయోత్పత్తులకు, ప్రత్యేమ్నాయ మార్కెట్లు నిర్ధారణచేసే విషయంపై బ్రిటిష్ ప్రతినిధులు, సమిష్టివిపణి మంత్రులకు ఒప్పందం కుదరలేదు. మళ్ళీ వచ్చే బుధవారంనర్చలుపునఃప్రారంభమవుతాయని సమాచేశం అధ్యక్షుడు యూబిర్ స్కెన్ చెప్పారు.

పున్నాగరాగానికి పాము రాక

మంగళగిరి, జులై 29: ఇక్కడ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయందగ్గర ఒక గ్రుడ్డివాడు ఫిడేలుపై పున్నాగరాగం వాయిస్తుండగా, ఎక్కడిలుండో ఒక నల్ల త్రాచుపాము ఆరాగం వింటూ గుడ్డివానిచుట్టూ చేరి వున్న జనంలోకి వచ్చింది.

ఎవ్వరినీకరవకుండాఫిడేలుపై వాయించే పున్నాగరాగాన్ని వింటున్న త్రాచు పాము సుమా చిన ఒక మనిషి దానిని కర్రతోకొట్టి చంపివేశాడు.

పున్నాగరాగముంటే పాముల కాంతి ప్రీతో ఈ సంఘటనవల్ల తెలుస్తున్నది. (స్వ. వి.)

మద్రాసు మోటారు బళ్లసుంకాల బిల్లు

పరిశీలక సంఘానికిపంప మంత్రి నిరాకరణ

మద్రాసు, జులై 29: మోటారు వాహనాలు సుంకాలను సవరించేబిల్లును పరిశీలక సంఘానికి పంపాలి అన్న ప్రతిపాదనను మద్రాస్ శాసనసభలో ఆర్థికమంత్రి శ్రీ భక్తవత్సలం నేడు వ్యతిరేకించారు. ఇప్పుడు చేసిన మార్పులతో కూడా యీ సుంకాలు, సాంతిదారులకు ఎక్కువగా వున్నాయనిన్నే వారు రూపాయికి 10 నా॥ పై॥ వంతున లెక్కలుబట్టి ప్రభుత్వానికి యివ్వొచ్చును అన్నారు ఆయన. "అదీగాక యీ సుంకాలను 1958 తర్వాత మార్చనేలేదు. ఇప్పుడుకూడా ప్రభుత్వం యీ సాంతిదారుల రాయబారాలను సైతం జాగ్రత్తగా పరిశీలించి వారు భరించగలిగేటంతే మేరకే యీ పన్నులను విధినూ సవరించింది." అని చెప్పారు. దీనివల్ల కార్మికులకు యిబ్బందులు కలుగుతాయనడానికి వీలులేదా కార్మికుల అవసరాలకు పౌకర్యాలకు అనేక నియమాలున్నాయి. వాటిని ప్రభుత్వం యేమీ మార్చలేదు గనుక వారికై యీ పన్నుల ప్రభావం వుండదు, అలాగే బస్సు ప్రయాణధరలను గూడా మార్చుచేయకుండా చేసే నిబంధనలను కూడా ప్రభుత్వం మార్చలేదు." అన్నారు.

ఈ సవరణబిల్లు సెలక్ట్ కమిటీకి పంపాలన్న ప్రతిపాదన వీగిపోయింది.

రైల్వే స్టేషన్లమధ్య టెలిగ్రాఫ్ తీగెలకోసివేత

న్యూఢిల్లీ, జులై 28: ఉత్తర రైల్వేమార్గంపైవాంకీంపూర్, మొరాదాబాద్, హర్దాల, మొరాదాబాదు స్టేషన్లమధ్య కొందరు వ్యక్తులు కంట్రోల్, టెలిగ్రాఫ్ తీగెలను తోసివేసినందున నిన్న రాత్రి ఆ స్టేషన్లపై రైళ్ళు రాకపోకలకు అంతరాయంకల్గిందని ఉత్తరరైల్వేశాఖ ప్రకటించింది.

ముఖ్యంగా డెహ్రాడూన్-హౌరా, ఢిల్లీ-లక్నో ఎక్స్‌ప్రెస్ సర్వీసులకు అంతరాయం ఏర్పడింది. పెక్కుగుడ్స్ బళ్లు రద్దు చేయబడ్డాయి.

నేటి వుదయం తరిగి రైళ్ళరాకపోకలు ప్రారంభమయ్యాయి. తీగెలు తోసివేసిన వారిజాడ తెలియరాలేదు.

బ్యాంక్ వేతనాల అవార్డుపై సుప్రీంకోర్టులో అప్పీలు

కలకత్తా బ్యాంక్ దరఖాస్తు: అవార్డు అమలు తాత్కాలికంగా నిలుపుటూ స్టే మంజూరు

న్యూఢిల్లీ, జులై 30:

ఇటీవల దేశంలో 66 బ్యాంకులలోని సిబ్బంది జీతాలను నిర్ణయిస్తూ జాతీయ పారిశ్రామిక ట్రిబ్యునల్ ఇచ్చిన అవార్డుపై కలకత్తా యునైటెడ్ ఇండస్ట్రియల్ బ్యాంక్ అప్పీలు దాఖలు చేయడానికి ఇవాళ సుప్రీంకోర్టు అనుమతించింది. అప్పీలుకు అర్జీపెట్టుకున్న బ్యాంకుకు సంబంధించినంతమటుకు ఈ అవార్డు అమలుజరగకుండా తాత్కాలిక 'స్టే' ఉత్తర్వును కూడా కోర్టు జారీచేసింది.

శాస్త్రి అవార్డు ప్రకారం బ్యాంకులు ఎ, బి, సి, డి అని నాలుగు తరగతులుగా విభజింపబడినవని వేతనాల నిర్ణయ కమిషన్ శాస్త్రి అవార్డును సవరించి, 'సి' తరగతి బ్యాంకుల సి 1, సి 2 అని రెండురకాలుచేసి, తమ బ్యాంకు సి 2 లో చేర్చి తక్కువ కరవుభత్యం నిర్ణయించగా, ఇప్పటి జాతీయ ట్రిబ్యునల్ సి 1, సి 2, 'డి' విభాగాలను రద్దుచేసి ఎ, బి, సి, తరగతులను మాత్రమే ఉంచాయని, ఇందువల్ల తాము నష్టపడవలసి వస్తోందని అప్పీలుదారైన ఇండస్ట్రియల్ బ్యాంక్ తమ అప్పీలులో పేర్కొన్నది.

ఈ అవార్డు అమలువల్ల సంవత్సరానికి 64 వేల రూపాయల్లో బ్యాంకు చెల్లించవలసి వస్తుందని, అంత చెల్లించగల తాహత్తు తమకులేదని ఈ బ్యాంకు వాదం చెల్లించగల తాహత్తు పరిశీలించకుండా కరవుభత్యాన్ని అన్ని బ్యాంకులు సమానంగా చెల్లించాలనడం చిన్న బ్యాంకులకు చాలా కష్టమవుతుందని సి 2, డి తరగతులను ఎత్తివేసి 7½ కోట్లు రూపాయలలోపు బ్యాంకులన్నింటినీ ఒకేతరగతి క్రింద నిర్ణయించడంలో ట్రిబ్యునల్ చిన్న బ్యాంకులకు హాని కలిగేట్లు వ్యవహరించిందని తమ అప్పీలు దరఖాస్తులో పేర్కొన్నది.

ప్రదేశ్ కాంగ్రెసు కార్యనిర్వాహకవర్గసమావేశం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, జులై 29: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యనిర్వాహక వర్గం శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షతనను నేడిక్కడ సమావేశమైంది. శ్రీ నీలం సంజీవరెడ్డి ఆయన మంత్రివర్గంలోని మంత్రులు కాలవరయ వచ్చారయ్యారు.

అజెండాలోని అంశాలను ఎత్తుకునే ముందు శ్రీ బ్రహ్మయ్య జిల్లా కాంగ్రెస్‌లు, కాంగ్రెసు సంఘాలు, పరిషత్‌లు, మొదలైనవాటి కార్యకలాపాలను సమీక్షించారు.

గత ఎన్నికలలో వచ్చిన ఫిర్యాదులను పరిశీలించేందుకు ఏర్పాటైన ఉపసంఘం యొక్క నివేదికను వారు విన్నారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యాలయానికి చెందిన శ్రీయుతులు పి చిదంబరశాస్త్రి, ఏ. వి. సూర్యనారాయణలను జిల్లాకాంగ్రెసు కమిటీల ఆర్థికపుస్తకాలు ఆడిటరీలుగా చేయాలని తీర్మానించారు.

మద్రాసు, జులై 29: హోటలు పనివారికి శిక్షణగరిపే శిక్షణశాల కొనసాగానిని మద్రాస్ రాష్ట్రంలో పెట్టాలని యోచిస్తున్నట్లు శ్రీమతి జోతి వెంకటాచలం మద్రాసు రాష్ట్ర హోటేళ్ళ సంఘం, మద్రాస్ నగర హోటేళ్ళ సంఘంయొక్క సంయుక్త సభలో చెప్పారు.

ఆరోగ్యమంత్రికి సభాపతి మందలింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 30: ఇవాళ ప్రశ్నల కాలములో ఆరోగ్యశాఖమంత్రి శ్రీ వై. శివరామప్రసాద్ ఒక ప్రశ్నకు సమాధానము ఇవ్వడానికి కొంత తాలుతీసుకుంటూవుండగా సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి 'మీరు రెండు నిమిషాలు వృధాచేశారు. వ్యవధిలేదు. తరువాతి ప్రశ్నకు సమాధానము ఇవ్వండి' అని మందలించారు. తరువాతి మంత్రి సమాధానము చెప్పుకున్నాక కొంతసేపటికి సభాపతి అనుమతితో ఆ సమాధానము చదివారు.

కాంగ్రెస్‌లో బాధ్యత గల యువకులు

(1 వ పేజీ తరువాయి)

దానికి రాబటానికి వీలుంటుందని వారన్నారు. అయితే తమిళనాడులోని ఇతర జిల్లాలకు నిధులు చేయటం లేదని ఆంధ్రదేశపు పత్రికలకు వచ్చినట్లే పత్రికలిచ్చి వుంటుందని వారు చెప్పారు. ఈ సమస్యనుగూర్చి తాము ముఖ్యమంత్రులిద్దరితో చర్చించలేదని తెల్పారు.

నటి జలాలతగాదా

కృష్ణా-గోదావరి పరీజలాల తగాదాసమస్యపై ఆడిగిన ప్రశ్నకుజవాబిస్తూ శ్రీ సంజీవయ్య గుల్జారీలాల్ నందా నివేదికను పరిశీలించేతీరవరకు వేచి వుండటం మంచిదన్నారు. గుల్జారీలాల్ నందా ఈ వివాదంలోని రెండుపక్షాలవారి భావాలను అర్థంచేసుకోవటం మంచిదని వారు చెప్పారు.

మద్రాస్ రాష్ట్రంలోని కాంగ్రెస్ సభ్యులు ప్రత్యేక ద్రవిడనాడు ఏర్పాటుకు చేసే ఆందోళనవల్ల ఎంతో అపాయం సంభవించనున్నదో ప్రజలకుబాగా బోధపరిచి డి. ఎం. కె. కార్యకలాపాలను బాగా ఎదుర్కొన్నారని వారన్నారు.

డి. ఎం. కె. నాయకుడు శ్రీ ఇ.వి.ఆర్. నాయకర్ మాట్లాడుతూ అబ్రీని నిషేధించటంవంటి కఠిన చర్యలు తీసుకోవటానికి తాము అనుకూలంకాదని వారు చెప్పారు.

బోధనాభాషా సమస్యను తమిళనాడు ముఖ్యమంత్రుల స్థాయి సమావేశమొకటి పరిశీలించాలని యన్నదని పరిణామదశలో కష్టాలుండక తప్పదని ఈ విషయంలో అవసరమైన చోట స్థానిక మార్పులు చేసుకునే అభాషదతి ఒకటి వుండాలని తాము భావిస్తున్నామని వారు తెల్పారు

గత సర్వఎన్నికల్లో శ్రీ వి. కృష్ణమీనన్ ఎన్నికకు ప్రతికూల వుద్యమాన్ని లేవదీసిన శ్రీ రామకృష్ణ బజాజ్ వారి సహచరులు తిరిగి కాంగ్రెస్‌లో చేరనున్నారనే వార్తలపై అడిగిన ప్రశ్నకు సమాధానమినూ తాము బీహార్ ప్రదేశ్ కాంగ్రెస్ సంస్థాగతులు, శ్రీ టి ఎం, యాజ్ఞిక్‌కు పంపితిరామని ఎవరూ కాంగ్రెస్‌లో తిరిగి సభ్యత్వానికి దరఖాస్తులు పెట్టకోలేదని చెప్పారు దరఖాస్తులు పెట్టే మామూలుగా తామిట్టి పునఃప్రవేశాన్ని ఆమోదించమని వారు తెల్పారు కాంగ్రెస్ అభ్యర్థులకు ప్రతికూలంగా ప్రచారంచేసిన వారెవ్వరూ కాంగ్రెస్ సభ్యులుకారని ఒక అభ్యర్థిని నిలబెట్టటానికి అంతిమ నిర్ణయం జరిగినప్పుడు అతనికి సహాయపడటం ప్రతికాంగ్రెస్ సభ్యుని విధి అని వారు చెప్పారు

లేఖలు

కోకు బొగ్గుకు లఘుపరిశ్రమల ఘోష

ఆర్యా, బోగుబొగ్గు, పరిశ్రమలకుప్రాణం వంటిది. సుమారు 6 నెలలనుండి విజయవాడలో ప్రభుత్వం ఏర్పాటుచేసిన డిపోలకు బొగ్గు సప్లయిలేక పేలాది చిన్నపరిశ్రమలన్నీ మూలబడిపోయినవి. వందరూపాయిల టన్నుధర రు 800 లకుకూడా బ్లాకులోదొరక్క, ప్రభుత్వానికి ఎన్నిఅర్జీలు, టెలిగ్రాములు పంపుకున్నా ఫలితంలేక, పేసారిపోతున్నారు. యజమానుల బ్రదుకులెలా వున్నా, పనివాళ్లు పనిలేక పస్తులుపడి ప్రభుత్వ వ్యవస్థను దూషిస్తూవుండడం నా చెవులలో వున్నాను.

ఈ బొగ్గు సప్లయి తతంగంవింటే ప్రభుత్వ వ్యవస్థదొంతో లోపభూయిష్టమయిపోయిందని తోచకమానదు. పరిశ్రమలకు ఈ బొగ్గు సప్లయికార్డులు అసిస్టెంటు డైరెక్టరు సిఫారసుమీద డైరెక్టరు ఆఫ్ కంట్రోల్డు కమాడిటీస్ ఏమోదు చేస్తారట. కొన్నిపెద్ద పరిశ్రమలకు వాగిను బొగ్గుకూడా యివ్వడం కద్దట. ఇదిగాక సెలవారీ బొగ్గుకార్డు కూడా వారికిస్తారట. వారు వాగిను బొగ్గు బ్లాకులో అమ్ముకొని కార్డు మీది బొగ్గులో తమ పరిశ్రమల్ని నడుపుకుంటారట. పైవాగిన్ బొగ్గుకు అజమాయిషీ లేదట. ఫౌండ్రీలు, కార్ఖానాలు మొదలగు చిన్నపరిశ్రమలకార్డులు బొగ్గు లేని డిపోలకు సమాదు చేయడం అక్కడ బొగ్గుదొరక్క లబోదిబోమని యేడ్వడం, పదిపాట్లు ఆఫీసుచుట్టూ తిరగడం నిత్యకృత్యమై పోయింపట. ఈ మధ్య 8 నెలలనుండి అదికూడా లేక పరిశ్రమలు మూసివేసి 'అలో లక్ష్మణా' అని హైదరాబాదు కుపోయి రికార్డులు తెచ్చుకోవడం ఇక్కడి డిపోదార్లు బొగ్గు అయిపోయిందని చెప్పడ, మళ్లీ ఆ కార్డులు మార్చుకోవడం హైదరాబాదు పంపడం ఎన్నిపుత్తరాలు వ్రాసినా అవి తిరిగి రాకపోవడం, ఇలా చిన్నపరిశ్రమ దారుల్ని నానా యాతనలు పెట్టుచున్నట్లు తెలుస్తూవుంది. యే డిపోకు యెన్ని కార్డులు యేర్పాటు చేసారో, ఆ కార్డుల్ని బట్టి ఆయా డిపోలకు ఎన్నిటన్నుల బొగ్గు సప్లయి చేయకలెనో, ఏ యే డిపోలో ఖర్చు కాగా యెంత నిలవవుందో అసిస్టెంటు డైరెక్టరు ఆఫీసులో లెక్కలులేకా? లేక (తిప్పి యాతనపెట్టి ఏదో కొంత గుంజుకోవలెనని పెట్టే తికమకలా? అర్థంకావడం లేదు. ఈ బొగ్గు దొరకని కారణంగా కర్రబొగ్గు ధరకూడా ఆకాశాన్నంటిందని, పరకాలం మూలంగా పనిపాటలు సాగక ఇబ్బంది పడుతున్నట్టు వారి ఘోష వినలేకున్నారు.

కావున ప్రభుత్వం వెంటనే చర్య తీసుకొని ఈ బొగ్గు యెద్దడి పరిష్కరిస్తే చిన్నపరిశ్రమలకు మాడుబెట్టినవారవుతారు.

(విజయవాడ) విళ్లా వేంకటరత్నకవి.

* * *

క్రీడారంగంలో ఆంధ్రులకు అన్యాయం

ఆర్యా, ఆగస్టు 27 వ తేదీ నుంచి జకార్తాలో జరుగనున్న ఆసియా క్రీడోత్సవాలకు ఎత్లెటిక్ పోటీలలో భారతదేశము తరుపున పాల్గొనడానికి జరిగిన పోటీలలో శ్రీ నాగభూషణం ఎన్నికైనట్లు ప్రకటించబడినది.

200 మీటర్ల పరుగు పందెములో శ్రీ మిల్కాసింగుకు ద్వితీయుడుగా వచ్చిన శ్రీ నాగభూషణంను చివరి నిముషమున తప్పించినందుకు ప్రతిఆంధ్రుడు నివారించదమన్నారు. ఇది చాలా శోచనీయము. ఇటువంటి అన్యాయాలు ఆంధ్రులకు చాలా జరుగుచున్నవి. ఆంధ్రులు అంటే ఇతర రాష్ట్రాలవారికి ద్వేషమా లేక అసూయా తెలియదు. క్వాలిఫయింగు పూర్తి కాబట్టి 200 మీటర్ల పరుగుపందెములో అర్హత ప్రతిభను చూపిన నాగభూషణం తప్పకుండా తుదిపోరి కూడా ఎన్నికవటం తథ్యమని ఎథ్లెటిక్ వర్గాలు భావించినవి. చిట్టచివరి క్షణములో ఆయనను తప్పించి వేయటం జరిగినది అందుకు కారణాలు అధికార ప్రకటనలో లేవు. దాదాపు ప్రతి ఆసియా క్రీడోత్సవాలకి అంధ్రులకు ఇటువంటి అన్యాయాలు జరుగుతున్నవి మిల్కాసింగుకు న్యాయత్వం కట్టబెట్టినందుకు ఇటువంటి అన్యాయం జరిగినది ఎన్నికయిన 17 మందిలోను పదముగ్గురు సిక్కులు. ఇకనుండి అయినా ఆంధ్రులకు ఇటువంటి అన్యాయాలు జరుగకుండా ఆంధ్ర మంత్రులు, శాసనసభ్యులు శ్రద్ధతీసుకొనవలసినదిగా కోరుతున్నాను

—వాసిరెడ్డి లక్ష్మీకాంతారావు,
(విశాఖపట్టణం-4)

* * *

ఆదనపు డిప్యూటిమంత్రులు

ఆర్యా, ఇటీవల అదనపు డిప్యూటీ మంత్రులను నియమించి విషయమై తెలానుండి ఒక పాదరుడు విచిత్రమైన అభిప్రాయములను వెలిబుచ్చినాడు. బహుశః వారు ప్రతిపక్షమునకు చెందుటవల్లనా అట్లు, వ్రాసియుండురను కొన్నాము మంత్రివర్గమును పెంచుటకు కారణములు మన్యము గా, (1) ప్రజలందరకు సాధ్యమైనంత ఎక్కువగా ప్రాతినిధ్యము నిచ్చుటకు, (2) మంత్రివర్గములోని పనివారి పని భారమును తగ్గించుటకు.

ఎక్కువ రాజకీయ పరిజ్ఞానముగల ఆంధ్రదేశములో సహజముగానే ఎక్కువమందికి మంత్రివర్గములో స్థానము నీయవలసి యుంటుంది. ఈ విషయములో మద్రాసు రాష్ట్రమును పోల్చుట హాస్యాస్పదము కాగలదు. రాష్ట్ర మంత్రివర్గములో వారి సంఖ్య తొమ్మిదివి, కేంద్రములో వారి ప్రాతినిధ్యము అత్యధికము ఇట్లుండుటవల్లనే రాష్ట్రములో వారికి సుస్థిర ప్రభుత్వం యేర్పడినది నేడు మనకు కావలసినదియు సుస్థిరప్రభుత్వమే అది కాకనేవా మా విజయవాడనగరములో వేసిన హాస్పిటల్ పునాదిరాయి ఇన్నేళ్లు యిక్కట్లుపడినది, ఈ విషయము ఎల్లరకు విదితమేగదా!

ఇక రెండవది, మంత్రివర్గములోని పని భారమును తగ్గించు విషయము. మనము కొద్దిడబ్బుకై ఇనుకొడినచో పందన్న ప్

'అవసరమైతే జైళ్ళకు వెళ్ళేందుకైనా సిద్ధం'

ప్రతిపక్ష నాయకుల హెచ్చరిక:

భూమి శిస్తు బిల్లులో అవకతవకలు సవరిస్తామని ముఖ్యమంత్రి హామీ

("ఆంధ్ర పత్రిక" ప్రతినిధి) హైదరాబాదు, జూలై 30:

"అగనపు భూమిశిస్తుబిల్లును, ప్రజాభిప్రాయాన్ని త్రోసిపుచ్చి ప్రభుత్వము శాసనముగావించినప్పటికీ, ఆ శాసనాన్ని అమలుజరుగకుండా యావదాంధ్ర రైతాంగము కృతనిశ్చయంతో పోరాడుతుంది. ఈ సందర్భంలో అవసరమైతే జైళ్ళకు పోవడానికైనా, పన్నులనిరాకరణ శాసనోల్లంఘన ఉద్యమాలు త్వరితముగా సాగించడానికికూడా రైతాంగము వెనుకంజవేయబోదు" అని నేడు హైదరాబాదు రైతుప్రదర్శనంను ఉద్బోధిస్తూ పలువురు ప్రతిపక్షనాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

రాష్ట్ర శాసనసభలో ఈబిల్లు చర్చకు నేడుతెచ్చిన సందర్భములో ఇరువది జిల్లాలనుండి రైతాంగ ప్రతినిధులు రాజధానికివచ్చి బహిరంగ సభలపైన ప్రదర్శనలలో పాల్గొన్నారు. శాసనసభ ముందున్న మైదానములో జరిగిన సభలు పరుగుపెట్టి, లెక్కచేయకుండా నాయకుల ప్రసంగాలను వేలాదిప్రజలు శ్రద్ధతో ఆలకించారు. రాష్ట్రము నలుమూలలనుండి అదనపు భూమిశిస్తును మళ్ళీతగ్గించాలనీ డిమాండు చేస్తూ వచ్చిన ప్రజలు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డికి ప్రతిపక్ష నాయకులు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య సమర్పించారు.

ప్రదర్శకులను సంబోధిస్తూ ముఖ్యమంత్రి ఇలా అన్నారు: "మీరు ఇంతక్రమశిక్షణతో వర్షము కురుస్తున్నప్పటికీ లెక్కచేయకుండా మీపట్టుదలను ప్రదర్శించినందుకు నేను అభినందిస్తున్నాను. వాకు తెలుసు మీలో చాలామంది కుప్పయిలవళ్ళై పైకి బడిచివచ్చారు. మరికొందరు రైళ్ళలో బస్సులలో వచ్చారు. ఇదే ప్రజాస్వామ్యయొక్క విశిష్టత. ప్రజలకు పరిపాలనపట్టి ఏదైనావిషయం జరుగుతుంటే దానిపైవారు వారి వ్యతిరేకతను చెల్లించడానికి తహతహలాడుతుంది. అ తహతహను మీరు నేడు చాలా క్రమశిక్షణతో వినియోగించుకున్నారు. చాలా సంతోషమైనది.

ముఖ్యమంత్రి తమ ప్రసంగములో ఇంకా ఇలా అన్నారు: "శిస్తు పెంచడమేగాని, అదనపు పన్నులు వేయడంగాని ప్రభుత్వానికికూడా సంతోషకరమైనదికాదు. మనము ప్రణాళికాబద్ధముగా ప్రగతిని సాధించుకుంటున్నాము. ప్రాజెక్టులు కట్టుకుంటున్నాము. వీటికి డబ్బు కావాలికదా? అందుకే పన్నులు వేయవలసి వస్తున్నది. ఏ ప్రభుత్వము పన్నులు వేసేసినా అసంతృప్తి వుంటుంది. వ్యతిరేకత వుంటుంది. అది మాకుకూడా తెలుసు.

ఈ బిల్లు తెచ్చామంటే రైతులపై హాయిలేని భారాన్ని మోపాలని కాదు. సాధ్యమైనంతవరకు రైతుకు ఎక్కువ భారముగా లేకుండానే చేయాలని సెలెక్టు కమిటీలోను, శాసనసభలోను మిత్రుల సలహాలు, సూచనలు తీసుకొని ఎంతవరకు రాయితీ యివ్వాలో ఇవ్వడానికి యత్నిస్తున్నాము. అయినా ఇంకా బిల్లులో అవకతవకలు వున్నాయంటే ఎప్పుడైనా సవరించడానికి ప్రభుత్వము సంసిద్ధముగా వుంటుందని మనవిచేస్తున్నాను. నేనూ రైతునే. ఈ బిల్లువల్ల నేను కూడా అదనముగా చెల్లించవలసిందే. అందువల్ల మీరు క్రమశిక్షణతో ఇళ్లకు వెళ్ళిపొండి. ప్రజలకు అన్యాయము చేయాలని మా ఉద్దేశ్యము కాదు. ఈ లోపుకూడా గోదావరిడెల్టా ప్రాంతపు కాంగ్రెసు శాసనసభ్యులను నన్ను కలుసుకొని కొన్ని ఇబ్బందులు వివరించారు వీటన్నింటిని పరిశీలించే బిల్లు న్యాయముగా వుండేటట్లు చేస్తాము.

ముఖ్యమంత్రి ప్రసంగములనంతరము శ్రీ సుందరయ్య, శ్రీ తెన్నేటి విశ్వనాథము మొదలైన నాయకులు ప్రసంగించారు నాయకులు ప్రసంగిస్తున్నప్పుడు ప్రదర్శకులు కరతాళధ్వనులు మిన్నుముట్టించారు.

శ్రీ సుందరయ్య ఇలాఅన్నారు: 'మన ఆంధ్రప్రదేశ్‌లో పన్నులభారము ఎక్కువ తలఒకటింటికి పన్నుగా 80ల వరకు వుంది. ఇదిచాలదన్నట్లు మరొక రు 10 కోట్లు ఈ బిల్లుద్వారా ప్రభుత్వము ప్రజలపై ముఖ్యంగా పేదరైతాంగముపై విధించబోతున్నది. ఈ బిల్లు కొన్ని సందర్భాలలో నూటికి నూరుపాళ్ళుగాక 500% వరకు శిస్తుభారము పెరుగుతున్నది. రెండు పూటల పంటకి పచ్చిపులుసో, మెరపకాయ కారమో వుంటే చాలు అనుకునే రైతు ఈ అదనపు భారాన్ని భరించలేడని మేము చెప్పాము. ప్రభుత్వము మావిజ్ఞప్తిని కాదని పూడాపిడిగా సెలెక్టు కమిటీలో పరిశీలనపూర్తి చేసి ఇప్పుడుశాసనసభలో బిల్లును పెట్టింది. ఈ బిల్లు ప్రాసుకాకుండా మేము ఎన్ని ప్రయత్నాలు చేయాలో అన్నీ చేస్తాము. కాంగ్రెసు సదాంధ్ర ప్రజానీకము కంకణము కట్టుకోవాలి. ఈ బిల్లు శాసనము చేసినా దానిని అమలుచేయనీయము అని చాటి చెప్పాలి.

ఇంతకు ముందే ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులకు ఎబ్బుకావద్దా అని అన్నారు నిజమే. మేము పన్నులకు వ్యతిరేకముగాను, కాని మన ప్రభుత్వపు పన్నులవిధానములో నే మార్పురావాలి. ఇప్పుడోగల పెద్ద పెద్ద నిధులపై ఎక్కువ పన్నులు వేయండి. కాని పూటకు తిండిలేని పేద రైతాంగముపై మాత్రము పన్ను అని మేము అంటున్నాము.

నేడు ఈ ప్రదర్శనములో కొన్ని గ్రామాలనుండే కొన్ని వేలమంది పాల్గొన్నారు. కాని చెప్పబిల్లు అమలు జరుగకుండా ఇరవై జిల్లాలోని 25 వేల గ్రామాలలోను పెద్దపెట్టున ప్రజలు విజృంభించాలి అవసరమైతే జైళ్ళకు వెళ్ళి ఈ అన్యాయపైన చట్టము అమలు గాకుండా మనము కృషి చేయాలి.

శ్రీ ముకుందరెడ్డి (రాష్ట్ర సోషలిస్టు పార్టీ అధ్యక్షులు) ప్రభుత్వానికి ఎబ్బు కావాలంటే పెద్ద పెద్ద జీతాలు తగ్గించి ప్రభుత్వశాఖలలో దుబారాను తగ్గించుకోవచ్చు. నేటికి గత పదేళ్ళుగా ఒకటేనుండి 18 వరకు తిరాలు వున్నాయి. ఇదంతా పరిశీలించకుండా కనీస శిస్తుకు 20 లు అని నిర్ణయించడము గారణం. ఇది రైతు ధిరించలేదు. అందుకనే మా జిల్లాలో ప్రజలందరు కలసి ఈ అదనపు శిస్తు కట్టకూడదని నిర్ణయించుకున్నాము. అవసరమైతే శాసన ధిక్కారానికు కూడా వెనుదీయము.

వామపక్ష జాతీయ వుద్యమంలో ఎలా ఎన్ని త్యాగాలు చేశామో అల్లాగే ఈ నాడుకూడా మా జిల్లా నుండు నిలబడి పోరాడుతుందని హామీ ఇస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (కాం.)-ఇన్ని వేలమంది మీరు గ్రామగ్రామాలనుండి ఇంతదూరములో కేంద్రానికి వచ్చారు. అసలు మిమ్ములను మేము ఇక్కడకు రప్పించాలని ఈ సమ్మేళనాలు దీనిని వ్యతిరేకించే బాధ్యత ఇక పైబడి మేము ఇదివరకే చాలా అన్యాయమని అసెంబ్లీలో ఇవ్వాళ్టిగా విని వించాము. మీరు కంపింపచేశారు. మీ పట్టుదలను ముఖ్యమంత్రే స్వయముగా చూచారు. మీ ఈ పట్టుదలే చివరికి నిరంకుశత్వము గాపోయే ఏ పన్నూ పెరగ అమలు గాకుండా చేయాలుతుంది. మీగు మీ మీ శాసనసభ్యులకు చెప్పండి. ఒక వేళ బిల్లు న్యాయమైనా దానిని అనుమతి గాకుండా చూడాలి. నేడు ఆంధ్రలో నూతనచరిత్ర ప్రారంభమైంది. మీ రంతా ఇప్పటివలె కట్టిగావుండండి. మీ వెంట మేము వుంటాము.

అటుతరువాత హిందూ మజార్ సభ నాయకులు శ్రీ బి. ఎస్. మహదేవ్ సింగ్, పాలమిస్టు నాయకులు శ్రీ సాంబమూర్తి కమ్యూనిస్టు పార్టీ రాష్ట్రసమితి కార్యదర్శి శ్రీ పింగళి రాజశేఖరరెడ్డి, కార్యాచరణ సమితి కార్యదర్శి శ్రీ వై. వి. కృష్ణారావు గారలు ప్రసంగించాక జయజయ ధ్వానాలు మిన్నుముట్టుతూ వుండగా సభ సమాప్తమైంది.

పన్నులు వేయకపోతే పథకాలు అమలుకావు

శిస్తు హెచ్చింపు: రెవెన్యూ మంత్రి సమర్థన

140 లక్షలు రాయితీ చేశారని వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, జూలై 30:

"తృతీయ ప్రణాళికలో సంకల్పించిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వానికి డబ్బు కావాలి. పన్నులు విధించకపోతే జాతీయ పునర్నిర్మాణ పథకాలు అమలు అవ్వవు అవుతుంది" అని రెవిన్యూమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి అన్నారు.

నేడు శాసనసభలో అదనపు భూమిశిస్తు బిల్లుపై మాట్లాడుతూ రెవిన్యూ మంత్రిపై విమర్శం వర్షాడించారు.

సభాపతి శ్రీ టి. వి. సుబ్బారెడ్డి అధ్యక్షస్థానములో వున్నారు.

శ్రీ రామచంద్రారెడ్డి ఇంకా ఇలా అన్నారు: 'సెలెక్టుకమిటీ అరు మూడు వేళాల్లో సమగ్రముగా చర్చించారు. సమస్యలను కూలంకషముగా చర్చించినందుకు ప్రతిపక్ష సభ్యులకు కృతజ్ఞత తెలుపుతున్నాను. భిన్నాభిప్రాయాలుగల సభ్యులు అసమ్మతి నివేదికలను ఇచ్చారు. అదనపు పన్నులు విధించే ఉద్దేశ్యముతో ప్రభుత్వము బిల్లును తీసుకొనిరావలసి వచ్చింది. అయితే సమగ్ర పరిశీలక సంఘం వారు అదనపువిధింపు, ప్రామాణిక విధింపులేదా భూమిశిస్తులో 75% వుండాలని నిర్ణయించారు. ఇంకా ఇతర సౌకర్యాలుగూడా చూపించబడతాయి. భూమి పలువల స్వప్నముగా పెరిగాయి. బిల్లుపై విమర్శ చాలామంది తీక్ష్ణ దృష్టిలో వుంది. వాస్తవానికి రైతాంగముపై పన్ను విధించడము ప్రభుత్వానికి సంతోషకరము. ఇప్పటివలెనే ఇవ్వబడిన మినహాయింపుల బిలువ రు 140 లక్షలవరకు వుంటుంది.

ప్రామాణిక శిస్తు లేదా భూమిశిస్తు తో కలిసి అదనపుశిస్తు ఫలితం సంతృప్తికరముగా వుంటుంది. ఇదివరకే 50 వయా పైపలకు మించకూడదు.

మెడ్యూలులలో ఉదహరించిన వనరులనుండి నిరులభించే మా గాణిభూములు విషయంలో అదనపుశిస్తు విధింపు ఎక్ఫలల్ మాగాణిభూమికి రు 26 లు దుఖ్ఖరీ భూమికి రు 59 లకు మించకూడదు బిల్లులో ఉదహరించిన కనీసరేటులో మార్పులేదు.

వర్షాధారపు పొలములక్రింద 20 యకరాలరిజర్వు గా లేదా నిర్వర్తి ఆయకటులలోని మాగాణిభూములకు హెచ్చింపు ప్రామాణికశిస్తు లేదా భూమిశిస్తు మీద 50 % వుండాలని నాలుగవ కేటగిరీ కు ఒక సబ్‌కాలం చేర్చబడింది. అదనపు శిస్తు ప్రామాణికశిస్తు, లేదా భూమిశిస్తు కలిసి రు 6 లకు తక్కువ రు 12 లకు మించి ఎక్ఫలల్ భూమికి, రు 9 లోపు రు 18 లకు మించి దుఫసల్ భూమికి తగ్గకూడదు.

భూమిపన్నును ఆంధ్రప్రాంతములో 31 వయా పైపలకు బదులు 18 వయా పైపలుగాను, తెలంగాణా ప్రాంతములో 25 వయా పైపలుగాను నిర్ణయించవలసి వచ్చింది.

శ్రీ తెన్నేటి విశ్వనాథము (దేవనల్ డెమాక్రటి) భూమిపన్ను విధింపు శాసనము లేకపోవడంగురు సభవారు ఈ బిల్లును పరిశీలించడానికి వీలులేదని ఆక్షేపణ తెలిపారు. పూర్వము బ్రిటిష్ వారు భూమిశిస్తుకు శాసనముచేసి దానిని బహుప్రయోగముద్వారా అమలు చేసే వారన్నారు.

తెలంగాణాలో హైదరాబాద్ లాండ్ రెవిన్యూచట్టము వుందని, ఆంధ్రలో రెవిన్యూశిస్తు పాండింగ్ ఆర్డరు వున్నదనీ రెవిన్యూమంత్రి చెప్పారు. ఆంధ్రలో పాండింగ్ ఆర్డరు వెల్లడటం వల్ల కూడా వెలితి బయటపడి పరిశీలించడానికి, అందువలన శ్రీ తెన్నేటి వారి ఆక్షేపణలో పసలేదని అన్నారు.

సభాపతి శ్రీ తెన్నేటి ఆక్షేపణను తోసివేసి ద్వితీయపఠనమునకు బిల్లును ప్రతిపాదించవలసిందిగా మంత్రిని కోరారు.

ఆక్షేపణకుండా ప్రశాంతముగా బిల్లును చర్చించవలసిందిగా సభవారికి సభాపతి విజ్ఞప్తి చేశారు. "ప్రశాంతతి అవసరము ఇప్పటికే ఈ బిల్లు పై చాలా విమర్శ వచ్చింది. ఇంతవరకు సభ్యుల నిగ్రహం చూశాను. ఇకముందు చర్చలలోకూడా ఆ ధోరణినే అవలంబిందగలరని ఆశిస్తున్నాను" అని సభాపతి అన్నారు.

"ప్రభుత్వం భూమిశిస్తు బిల్లు చేసి తీరుతుంది"

—శ్రీ సంజీవరెడ్డి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్ జూలై 30: అభివృద్ధి కార్యక్రమాలు సక్రమంగా నిర్వహింపబడేటందుకు గాను ప్రజల పన్నుల భారాన్ని పరిహరించాలని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఆంధ్రప్రజలకు విజ్ఞప్తి చేశారు.

కేరళ క్రైస్తవుల సభలో ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి చెదరింపులకు లొంగడనీ ప్రభుత్వం శిస్తు శాసనం మాను కోదని చెప్పారు. శాసనసభలో అధికాంశ ముఖ్యమైన బిల్లుపై చర్చ జరుగుతున్నది. కొంత వ్యతిరేకత పైకి అగుపిస్తున్నది. కొందరు పెద్దలు, ప్రదర్శనలు అని చెదిరిస్తున్నారు. ఇదంతా దురదృష్టం. తిప్పు. ప్రజలు అభివృద్ధికి నడుంకట్టి కొంత యిబ్బందులను సహించాలి. ప్రభుత్వం అర్థికి స్వేచ్ఛ మనలేవాలని ప్రయత్నం చేస్తున్నది దీనివల్ల జాతి మతి విశేషాల ప్రమేయంలేకుండా అందరికీ లాభం చేకూరుతుంది." అని సభాపతి అన్నారు.

శ్రీయుతులు కొనుప్రభాకరరెడ్డి, పరుమూరి కూడా ప్రసంగించారు. డా॥ మా సెస్ అధ్యక్షత ప్రతిక పదిగారు.

"ప్రభుత్వం భూమిశిస్తు బిల్లు చేసి తీరుతుంది"

—శ్రీ సంజీవరెడ్డి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్ జూలై 30: అభివృద్ధి కార్యక్రమాల సక్రమంగా నిర్వహింపబడేటందుకు గాను ప్రజల పన్నుల భారాన్ని పరిహరించాలని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఆంధ్రప్రజలకు విజ్ఞప్తి చేశారు.

గయ పట్టణంలోని పాఠశాలోపాధ్యాయులు, పాఠశాల విద్యార్థుల్లో ఎంతమందికి కుష్టువ్యాధి వున్నదో మచ్చు పరిశీలనను జరుపవలసిందిగా గయ జిల్లా మేజస్ట్రేటు ఆరోగ్య శాఖాధికారులకు సలహానిచ్చారు.

పాఠశాలోపాధ్యాయుల్లో ఎక్కువమందికి ఈ వ్యాధి వున్నదని విద్యార్థులకుకూడా ఇది వ్యాపిస్తున్నదని స్థానిక పాఠశాల విద్యార్థుల సంరక్షకులు కొందరు జిల్లా మేజస్ట్రేటుకు ఫిర్యాదు చేసుకున్నారు.

12,00 మంది బడిపిల్లలకు కుష్టువ్యాధి: గయలో దుస్థితి

గయ, జూలై 30:

గయ పట్టణంలోని 30,000 మంది బడిపిల్లల్లో కనీసం 4 శాతం మందికి కుష్టువ్యాధి వున్నట్టు అనుమానించ బడుతున్నట్లు అధికారికత్యా తెలుస్తున్నది.

గయ పట్టణంలోని పాఠశాలోపాధ్యాయులు, పాఠశాల విద్యార్థుల్లో ఎంతమందికి కుష్టువ్యాధి వున్నదో మచ్చు పరిశీలనను జరుపవలసిందిగా గయ జిల్లా మేజస్ట్రేటు ఆరోగ్య శాఖాధికారులకు సలహానిచ్చారు.

పాఠశాలోపాధ్యాయుల్లో ఎక్కువమందికి ఈ వ్యాధి వున్నదని విద్యార్థులకుకూడా ఇది వ్యాపిస్తున్నదని స్థానిక పాఠశాల విద్యార్థుల సంరక్షకులు కొందరు జిల్లా మేజస్ట్రేటుకు ఫిర్యాదు చేసుకున్నారు.

వ్యవసాయ పథకాల అమలుకు ప్రాధాన్యం

నందా హెచ్చరిక: మూడవ పణాళికలో లక్ష్యాన్ని పెంచాలని కృష్ణమాచారి సూచన

డి.యం.కె. నాయకులపై నేరారోపణ

విచారణ ఆగస్టు 9 కి వాయిదా

న్యూఢిల్లీ, జూలై 30: వ్యవసాయ సంబంధమైన కార్యక్రమాలకు ప్రాముఖ్యతను, వాటిని సత్వరంగా సమర్థనీయంగా, విజయవంతంగా అమలు జరపవలసిన ఆవశ్యకతను తెలుసుకోవాలని కేంద్ర ప్రణాళికా శాఖామంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడు కోరారు.

పరూజలిశాసము, పంచాయతీరాజ్‌లపై ఏర్పాటుచేసిన వారికి పరూశేళాలకి ప్రారంభోత్సవంచేస్తూ, కేంద్ర ఆర్థిక వ్యవస్థలో అత్యంతముఖ్యమైన ఏకైక కారణము వ్యవసాయమని, దీనివిషయమై ప్రజలు, ప్రభుత్వము చాలాఎండ్ల పాటు బ్యాంతి వహించవలసి వుంటుందని శ్రీ నందా చెప్పారు.

పరూశేళాలకి కేరళమంత్రులనుండి కెలప్‌మెంటు కమీషనర్లు, తదితర సీనియర్ అధికారులు (గోవా, దామన్, దీవ్ కాకుండా) హాజరయ్యారు. ఈ పరూశేళము ఆగస్టు 1 వ తేదీ ముగుస్తుంది. తరువాతి రాష్ట్రమంత్రుల పరూశేళం జరుగుతుంది.

నేటి పరూశేళంలో మూడ్రోజుల వారంతా వ్యవసాయ ప్రాముఖ్యతకు నొక్కి వక్కాణించారు.

శ్రీ వి. టి. కృష్ణమాచారి అధ్యక్షోపన్యాసమిస్తూ, తృతీయ ప్రణాళికలో వ్యవసాయానికి సంబంధించి చేయబడిన లక్ష్యాలను పెంచాలన్నారు. వర్షే 10, లేక 15 ఏండ్లకు వ్యవసాయ విధాన లక్ష్యమును ఖచ్చితంగా నిర్వచించాలన్నారు. 1971 నాటికి వ్యవసాయోత్పత్తిని 1961 నాటికంటె రెట్టింపు సాధించాలన్న లక్ష్యాన్ని, 1976 నాటికి తిలవరి వ్యవసాయోత్పత్తిని పెంచాలన్న లక్ష్యాన్ని అంగీకరించాలని, ఈ లక్ష్యాలను సాధించేందుకు జాతీయ స్థాయిలో కృషిచేయాలని శ్రీ వి. టి. కృష్ణమాచారి అన్నారు.

పరూజ వికాసశాఖ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ మాట్లాడుతూ రాష్ట్రాలకి వ్యవసాయము కీలక ప్రాయమైనదన్నారు. వ్యవసాయోత్పత్తిని ఎక్కువ చేయడంలో ఎంతవరకు కృతకృత్యులమైనదనేది పంచాయతీ రాజ్ విజయానికి గీటురాయి అన్నారు.

శ్రీ నందా తమ ఉపన్యాసంలో యింకా యిలా అన్నారు: "పారిశ్రామికాభివృద్ధి ప్రాముఖ్యతను నేను తక్కువ చేయడంలేదు. పరిశ్రమలకు తగినస్థానం లేక దేశ ఆర్థిక వ్యవస్థ కొన్ని దెబ్బలుగా చాలా అస్తవ్యస్తంగా వుంది. ఇందువల్ల వ్యవసాయానికికూడా హాని కలిగింది. అయినప్పటికి మన ఆర్థిక జీవితంలో వ్యవసాయానికి ప్రముఖస్థానమున్నది.

వ్యవసాయ కార్యక్రమాలను పత్యరంగా అమలు చేయాల్సిన ఆవశ్యకత యిటీవలే మాకు తెలిసివచ్చింది. అయినా ఈ ఆవశ్యకత ఆచరణలో పెట్టబడుతుందా అనేది కొంచెము అనుమానాస్పదంగా వుంది."

చిన్న మొత్తాల పొదుపు

కాళ్ళకటివరం, జూలై 29: కాళ్ళకటి నగరం పంచాయతీసమితి బి. డి. ఓ. శ్రీ పి. ఎం. రాచయ్య, సమితి విస్తరణ శాఖోద్యోగులు యీ నెల 19 వ తేదీన ఆర్. కె. వి. బహదూర్ వారి పేటలో చిన్న మొత్తాల పొదుపు ఉద్యమాన్ని ప్రజలకు వివరించి, 50 కుటుంబాలవారు రు 545 లు చిన్న మొత్తాల పొదుపు క్రింద దాచుకునేట్లు చేశారు.

వాలా పదుపాయాలు కల్పించిందన్నారు.

నెల్లూరుజిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పి. పెంచలయ్య రెడ్డి కూడా మాటాడుతూ పంచాయతీ రాజ్ వల్ల గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పాంచ సంక్షేమ కార్యక్రమాలకు ఉద్యోగులు పనిచేయగలరు. కాని జాతీయ విద్యతకు పరస్పర అవగాహనకు హామీలుగా కూడా తోడ్పడాలి. చిలవ చిత్రాలస్థాయిని మెరుగుపరచేందుకు సూచనలు చేస్తే పరిశీలిస్తాము.

మద్రాసు ఆకాశవాణికి చెందిన శ్రీ మల్లిక్ సంగీత బృంద అనంతరం జాతీయ గీతాలాపనతో సభ కార్యక్రమం ముగిసింది.

గతరాత్రి కావలిలో బహిరంగ సభలో ఉపన్యసిస్తూ, కాంగ్రెసుపై విశ్వాసముతో నిలిచి కాంగ్రెసుకు వోటు చేసి తనను ఎన్నుకున్న వోటర్లకు డా॥ తెలవాడ గోపాలరెడ్డి కృతజ్ఞతను వెల్లడించారు.

డా॥ గోపాలరెడ్డి యిలా అన్నారు: "నెహ్రూ నాయకత్వాన కాంగ్రెస్ సాధించిన విజయాలు ప్రజలలో కాంగ్రెసుపై నమ్మకాన్నికల్గించాయి. ఈ విషయం యిటీవలి జనరల్ ఎన్నికలలో బాగా బుజువయింది."

"కాంగ్రెసు కార్యక్రమాలపాలనుకించపరచే టటువంటి లేదా దేశానికి నేవ చేసే కాంగ్రెసుకన్నా కించపరచేది ఏదీ చేయరాదు. దేశము ఒకవైపు శాంతితో పరిహరిస్తు సమస్యను మరోవైపు పాకిస్తానును ఎదుర్కొంటున్నది. దురాక్రమణ ఎక్కడనుండి జరిగినా ఎదుర్కొనేందుకు దేశము సర్వసంసిద్ధంగా వుంది. అయినా నెహ్రూ సమస్యనెహ్రూ పరిష్కరిస్తే అలా యిలా తేల్చే దారిలో ప్రసక్తి తెచ్చు లేదని భావిస్తాడు. అతడి దాని నాయకత్వాన్ని విశ్వసించేలా కోవాలనే ఆతురతతో వున్నది. భారతపట్ల, ప్రపంచ గౌరవ మన్నన లందుకున్న, నాయకుల వ భారత నాయకులు శ్రీ జవహర్‌లాల్ నెహ్రూపట్ల నెహ్రూ అసూయపడుతున్నది."

పెద్దారి పదిమంది నీటిపారుదల కమతి కల్పించే పథకం తప్పక అమలు జరుపబడుతుంది. ఇందు పై కావలి రైతులు అనుమాన పడవలసిన అవసరము లేదు"

పథకం అధ్యక్షతవహించిన జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎస్. పెంచలరెడ్డి మాట్లాడుతూ పంచాయతీ రాజ్ వల్ల గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పాంచ సంక్షేమ కార్యక్రమాలకు ఉద్యోగులు పనిచేయగలరు. కాని జాతీయ విద్యతకు పరస్పర అవగాహనకు హామీలుగా కూడా తోడ్పడాలి. చిలవ చిత్రాలస్థాయిని మెరుగుపరచేందుకు సూచనలు చేస్తే పరిశీలిస్తాము.

మద్రాసు ఆకాశవాణికి చెందిన శ్రీ మల్లిక్ సంగీత బృంద అనంతరం జాతీయ గీతాలాపనతో సభ కార్యక్రమం ముగిసింది.

గతరాత్రి కావలిలో బహిరంగ సభలో ఉపన్యసిస్తూ, కాంగ్రెసుపై విశ్వాసముతో నిలిచి కాంగ్రెసుకు వోటు చేసి తనను ఎన్నుకున్న వోటర్లకు డా॥ తెలవాడ గోపాలరెడ్డి కృతజ్ఞతను వెల్లడించారు.

డా॥ గోపాలరెడ్డి యిలా అన్నారు: "నెహ్రూ నాయకత్వాన కాంగ్రెస్ సాధించిన విజయాలు ప్రజలలో కాంగ్రెసుపై నమ్మకాన్నికల్గించాయి. ఈ విషయం యిటీవలి జనరల్ ఎన్నికలలో బాగా బుజువయింది."

"కాంగ్రెసు కార్యక్రమాలపాలనుకించపరచే టటువంటి లేదా దేశానికి సేవ చేసే కాంగ్రెసుకన్నా కించపరచేది ఏదీ చేయరాదు. దేశము ఒకవైపు శాంతితో పరిహరిస్తు సమస్యను మరోవైపు పాకిస్తానును ఎదుర్కొంటున్నది. దురాక్రమణ ఎక్కడనుండి జరిగినా ఎదుర్కొనేందుకు దేశము సర్వసంసిద్ధంగా వుంది. అయినా నెహ్రూ సమస్యనెహ్రూ పరిష్కరిస్తే అలా యిలా తేల్చే దారిలో ప్రసక్తి తెచ్చు లేదని భావిస్తాడు. అతడి దాని నాయకత్వాన్ని విశ్వసించేలా కోవాలనే ఆతురతతో వున్నది. భారతపట్ల, ప్రపంచ గౌరవ మన్నన లందుకున్న, నాయకుల వ భారత నాయకులు శ్రీ జవహర్‌లాల్ నెహ్రూపట్ల నెహ్రూ అసూయపడుతున్నది."

పెద్దారి పదిమంది నీటిపారుదల కమతి కల్పించే పథకం తప్పక అమలు జరుపబడుతుంది. ఇందు పై కావలి రైతులు అనుమాన పడవలసిన అవసరము లేదు"

పథకం అధ్యక్షతవహించిన జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎస్. పెంచలరెడ్డి మాట్లాడుతూ పంచాయతీ రాజ్ వల్ల గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పాంచ సంక్షేమ కార్యక్రమాలకు

జాతీయ సమైక్యతకు:

భాషామత సమస్యలపై కలహాదోరణి ప్రమాదకరం

విద్యార్థులలో కమశిక్షణ అవసరమని కేంద్రమంత్రి డా॥ బి. గోపాలరెడ్డి ఉద్బోధ

(స్వకీయ విలేఖరి)

మద్రాసు, జూలై 30: భారతి సత్వాలయ్యేందుకు బిలువగా తమ వ్యక్తిత్వాన్ని అభివృద్ధి పరచుకు నేందుకు విద్యార్థులలో క్రమశిక్షణ అవసరమని కేంద్ర సమాచార ప్రసారశాఖల మంత్రి డా॥ తెలవాడ గోపాలరెడ్డి నొక్కి వక్కాణించారు.

కావలిలో విద్యార్థి సంఘానికి ప్రారంభోత్సవంచేసిన సందర్భంలో మాట్లాడుతూ డా॥ గోపాలరెడ్డి యింకా యిలా అన్నారు.

"క్రమశిక్షణలేని విద్యార్థి దేశానికి బరువు, భారం, మతాలకు సంబంధించిన సమస్యలపై కొట్లాడుటకే ధోరణి, వాటిని గోరంతలు కొండంతలుగా చేయడాలు జాతీయ సమైక్యతకు ప్రమాదకరములు. ఈ సమస్యల విషయంలో ప్రజలు సమ్యక్ దృక్పథాన్ని అవలంభించడం అవసరమౌతుంది. ఈ విషయంలో వార్తాపత్రికలు నిర్వహించవలసిన బాధ్యతవుంది. ఆయా వాటి నిలువలను ప్రక్రమంగా అవగాహన చేసుకోవడం, అరువుతో వ్యవహరించడం పరస్పర అవగాహనకు, జాతీయ ఐక్యతాభివృద్ధికి తోడ్పడుతవి.

రేడియో ప్రజా సంస్కృతి సంప్రదాయాల ప్రతిబింబింపజేసి, ప్రతిభావంతులైన కళాకారులతో రేడియో కార్యక్రమాలు పాలు నేందుకు అవకాశ మివ్వాలి. చలవచిత్రాలు వినోదాన్ని, ఉల్లాసాన్ని కలిగించేందుకు ఉద్దేశించబడరాదు. కాని జాతీయ ఐక్యతకు పరస్పర అవగాహనకు హామీలుగా కూడా తోడ్పడాలి. చిలవ చిత్రాలస్థాయిని మెరుగుపరచేందుకు సూచనలు చేస్తే పరిశీలిస్తాము.

మద్రాసు ఆకాశవాణికి చెందిన శ్రీ మల్లిక్ సంగీత బృంద అనంతరం జాతీయ గీతాలాపనతో సభ కార్యక్రమం ముగిసింది.

గతరాత్రి కావలిలో బహిరంగ సభలో ఉపన్యసిస్తూ, కాంగ్రెసుపై విశ్వాసముతో నిలిచి కాంగ్రెసుకు వోటు చేసి తనను ఎన్నుకున్న వోటర్లకు డా॥ తెలవాడ గోపాలరెడ్డి కృతజ్ఞతను వెల్లడించారు.

డా॥ గోపాలరెడ్డి యిలా అన్నారు: "నెహ్రూ నాయకత్వాన కాంగ్రెస్ సాధించిన విజయాలు ప్రజలలో కాంగ్రెసుపై నమ్మకాన్నికల్గించాయి. ఈ విషయం యిటీవలి జనరల్ ఎన్నికలలో బాగా బుజువయింది."

"కాంగ్రెసు కార్యక్రమాలపాలనుకించపరచే టటువంటి లేదా దేశానికి సేవ చేసే కాంగ్రెసుకన్నా కించపరచేది ఏదీ చేయరాదు. దేశము ఒకవైపు శాంతితో పరిహరిస్తు సమస్యను మరోవైపు పాకిస్తానును ఎదుర్కొంటున్నది. దురాక్రమణ ఎక్కడనుండి జరిగినా ఎదుర్కొనేందుకు దేశము సర్వసంసిద్ధంగా వుంది. అయినా నెహ్రూ సమస్యనెహ్రూ పరిష్కరిస్తే అలా యిలా తేల్చే దారిలో ప్రసక్తి తెచ్చు లేదని భావిస్తాడు. అతడి దాని నాయకత్వాన్ని విశ్వసించేలా కోవాలనే ఆతురతతో వున్నది. భారతపట్ల, ప్రపంచ గౌరవ మన్నన లందుకున్న, నాయకుల వ భారత నాయకులు శ్రీ జవహర్‌లాల్ నెహ్రూపట్ల నెహ్రూ అసూయపడుతున్నది."

పెద్దారి పదిమంది నీటిపారుదల కమతి కల్పించే పథకం తప్పక అమలు జరుపబడుతుంది. ఇందు పై కావలి రైతులు అనుమాన పడవలసిన అవసరము లేదు"

పథకం అధ్యక్షతవహించిన జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎస్. పెంచలరెడ్డి మాట్లాడుతూ పంచాయతీ రాజ్ వల్ల గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పాంచ సంక్షేమ కార్యక్రమాలకు

పసుపు

అహ్మదాబాద్‌లో హర్తాళ్:

బస్సులపైరాళ్ల

ఇటీవల రాజధానిలో ఆంధ్రప్రదేశ్ విద్యాసహకారమండలి సభ్యుల, జిల్లాపరిషత్తుల అధ్యక్షుల, విద్యాశాఖాధికారుల సంయుక్త సమావేశం జరిగింది; ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి సభికు ప్రారంభోత్సవం జరుపుతున్నప్పటి చిత్రం.

ఆరు కరువులు, మూడు వరదలు

కడపజిల్లా రైతుల దుస్థితి: జలాధారాలు కల్పించాలని జిల్లాకాంగ్రెస్‌కార్యదర్శి విజ్ఞప్తి

కడప, జూలై 25: కడపజిల్లాలో గత 13 సంవత్సరాలలో 7 కరువులు, మూడేండ్లు వరదలు వచ్చినందున రైతులు, కూలీలు పడుతున్న కష్టాలను గురించి కాళ్వీర శాసనసభ్యులవారుగారు పూనుకొనాలని, అందుకు తగిన ప్రభుత్వ దృష్టిలోవున్న జలాధారాల పథకాలను యీ ప్రణాళికలో పలు పూర్తిగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ కడపజిల్లా కాంగ్రెసు సంఘ కార్యదర్శి యిల్లాప్రగడ్డా రు:

కడపజిల్లాలో 1949,53 సంవత్సరాలలో అతివృష్టివలన పెద్దగా వరదలు వచ్చి నదీప్రాంతాలలోని భూములు కొట్టుకపోవుట, పైర్లు చెడిపోవుట, పశువులు తెగిపోయి పైర్లు నష్టమవుట మొదలయిన నష్టాలు కలిగినవి.

1950 లో కొద్దిపాటి క్షామం, ఆ తర్వాత రెండు సంవత్సరాలు జిల్లా అంతటా దుర్భరక్షామం కలిగినది. 1958 నుండి వరుసగా 4 సంవత్సరాలు కరువు అనే దిక్కులేదుగానీ, కొన్ని ప్రాంతాలలో అనావృష్టివలన, కొన్ని ప్రాంతాలలో పైర్లకు తెగుళ్ళవలన రైతులకు నష్టాలు కలిగినవి 1967 లో కొన్ని ప్రాంతాలలో అనావృష్టివలన దుర్భర క్షామం కలిగినది. అందుకు ప్రభుత్వం సహాయపరిహారం చేసింది. 1959 లో ప్రభుత్వంద్వారా కడపువుమలు జరుపబడినవి. నీళ్ళ ఆర్థికబర్ వరకు అనావృష్టి వల్ల క్షామం ఏర్పడినది. ఈ సందర్భంలో కరువుపనుల కార్యక్రమం జరుగక పోలేదు. 1960 ఆర్థికబరువరకు అనావృష్టివలన తీవ్ర క్షామపరిస్థితులు ఏర్పడినందున 61 లో కూడా కరువుపనుల కార్యక్రమాలు జరుగకపోలేదు.

పై కారణాలవల్ల క్షామ బాధితో రైతులు కనీస అవసరాలకొరకు ప్రభుత్వంనుండి అప్పులు తెచ్చుకొనుట జరిగినది. కాని అప్పులు తీర్చే పరిస్థితి మే లేదు. జిల్లాలో సగటున రైతులకు ఆహారధాన్యాల పంట సగటున ఆరు అణాలకంటే ఎక్కువ పండలేదు. పులివెందుల, కమలాపురం, జమ్మలమడుగు తాలూకాలలో మెట్టపైరు, కనక్కాయ పైరు సగటున ఎకరానికి 15 మణుగులకంటే ఎక్కువ పండలేదు. కాయచోటి, రాజంపేట, సిద్ధవటం, బద్వేలి తాలూకాలలో చిన్న చిన్న కాలువ లాధారంగల ప్రాంతాలలో పంటరూపాయకు 6 అణాలుమాత్రమే. ప్రొద్దుటూరు కడప తాలూకాలలో కె. సి. కాలువ వంటి జలధారాలు కలిగిన ఏ కొద్ది ప్రాంతాలలోనో తప్ప తక్కిన ప్రాంతాలలో రైతులు ఎంతో కష్టించి, నికృష్టముగా ఖర్చుచేసినను సగటున మూటికి 70 మంది రైతులు అప్పుల బాధలోనే వున్నారు. కొంతమంది పెద్దరైతులు వ్యవసాయంలో సాధ్యాన్ని గురించి, వారి లాంఛనాలకు గిట్టింపు గాకపోవడంలో వ్యవసాయాన్ని వదలి వ్యాపారాలు చేసుకొని జీవనోపాధి గడుపుతున్నారు. ఆహారపంటలు పండించే రైతులకు-స్వంతంగా భూమి వుండి, స్వయంగా కష్టంచేస్తే, పంటలు సక్రమంగా పండితే, పెట్టుబడిపోను రైతుకు రోజుకు 8 అణాలు కూలీ మాత్రమే పడుతున్నది. ఈ కారణాల వల్ల రైతుల కష్టాలు చాలా నికృష్టముగా వున్నవి. కాబట్టి రైతులకు, భూమికి తగిన జలధారాలు అవసరమైనట్లు, అందరాలు తియారై ప్రభుత్వదృష్టిలో వున్న పథకాల అమలును కడపజిల్లాలో మూడవప్రణాళిక ముగిసేలోపల పూర్తి చేయవలెనని ప్రభుత్వాన్ని కోరుచున్నాను."

కంకటిపాశెంలో అగ్నిప్రమాదం

150 ఇళ్లు దగ్ధం

బాపట్ల, జులై 27: ఇక్కడికి మూడుమైళ్లలోని కంకటిపాశెం గ్రామంలో గత సాయంత్రం అగ్నిప్రమాదం సంభవించి 150 పూరిళ్లు, 5 వరుసల పాకలు, 20 గడ్డివాములు, 200 బస్తాల వడ్లు, ఒక డాబా మిద్దె కాలిపోయాయి. (స్వ.వి.)

దేశంలో చీలికలు తెగోరుతున్న వర్గాలు

శ్రీ సుబ్రహ్మణ్యం విరసన

కోయంబత్తూరు, జూలై 29:— ఇటీవలి పమిపంలోని పెరియనాయకన్‌పాలయంలో క్షేత్రపరిశీలనలూతెన ధవనానికి ప్రారంభోత్సవంచేసిన కేంద్ర పుక్కు, భారీపరిశ్రమలమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం దేశాన్ని విడగొట్టి దేశాభివృద్ధి చెందదని ప్రజలలో కొన్ని వర్గాలవారు నోటికొచ్చినట్టు మాట్లాడటం అనుచితమన్నారు.

ప్రజల కొనుగోలుశక్తి, వుత్పత్తి చేసిన వస్తువును అమ్మగల ప్రాంతం వీటిని పరిశీలించి పరిశ్రమలను స్థాపించవలసి యున్నదని తెల్పుతూ వారు వుత్పత్తి చేసిన పరుకు వంటిటినీ ద్రవిడనాడు వంటి చిన్నప్రాంతంలో అమ్మటం సాధ్యమవుతుందా అని ప్రశ్నించారు.

ఈ క్షేత్రపరిశీలనలు వంతెన నిర్మాణాలు, ఆనకట్ట నిర్మాణాలకు వాడుక చేసే యంత్రాలను వుత్పత్తి చేస్తాయి.

సభకు శ్రీ పి. ఆర్. రామకృష్ణన్ ఎం. పి. అధ్యక్షతవహించారు.

మైసూర్ బెంగుళూర్ కళాశాలల విద్యార్థుల సమ్మె విరమణ

పభుత్వ హామీ ఫలితం: పిమోగాలో ముఖ్యమంత్రి కారుపై రాళ్లు; లాఠీచార్జీ

బెంగుళూరు, జులై 30: జీతాల పెంపుదలకు నిరసనగా మైసూర్ బెంగుళూరు కళాశాల విద్యార్థులు సాగిస్తున్న సమ్మెను అనుసరించి రెండు రోజులు ముందుగానే విరమించుతున్నట్లు నిన్నరాత్రి విద్యార్థి సంఘం చేసిన ప్రకటనను పురస్కరించుకుని నగరంలోని కాలేజీలకు విద్యార్థులు నేటి ఉదయం హాజరయ్యారు. ప్రశాంత వాతావరణంలో ప్రభుత్వం విద్యార్థులు కోర్కెలను పరిశీలించి విరక్కరించ గలదనే ధీమాతో ఈ సమ్మె విరమించుకుంటున్నట్లు విద్యార్థి సంఘం గతరాత్రి సమావేశమై ఆలోచించిన తర్వాత ప్రకటించింది. పరిస్థితులను సునిశితపరిశీలించుకు నేటంగుకు సంఘం తిరిగి రేపు సమావేశమౌతారు.

షిమోగాలో ముఖ్యమంత్రిపై రాళ్లు

షిమోగాలో కొత్తమార్కెట్ భవనం ఒక దానికి పునాదిరాయివేసి తిరిగి వెళ్ళిపోతున్న ముఖ్యమంత్రి కారుపై కొందరు విద్యార్థి ప్రదర్శకులు రాళ్లు రువ్వారనీ, శ్రీ నిజలింగప్పకు అదృష్ట వశాత్తు గాయాలు తగలలేదనీ, పోలీసుల తోక్కుంటే విద్యార్థి ప్రదర్శకుల పరుగు [లాఠీఛార్జీతో] చేశారనీ తెలుస్తోంది. ముఖ్యమంత్రి కారుకు కొందరు విద్యార్థులు అడ్డంగా పైటాయించారట. 8 గురు విద్యార్థులను పోలీసులు అరెస్టుచేశారు.

అటుతర్వాత విద్యార్థులు తిరిగి పెద్ద ఊరేగింపుగా వెళ్లి కస్టడీలోనికి తీసుకున్న విద్యార్థులను వదలమని నినాదాలుచేశారు. పోలీసుస్టేషన్ గేటు విరగొడతామని విద్యార్థులు బెదిరించగా పోలీసులు మరోసారి లాఠీ ఛార్జీ చేశారు.

ముగ్గురికి గాయాలు

ఒక స్థానికి విద్యార్థికి తలపై గట్టి గాయమైంది. మరియిద్దరు స్వల్పంగా గాయపడ్డారు. నాగరిక యువజనసమితి తరువాత ఒక సభజరిగి పోలీసుల దండ ప్రయోగాన్ని తీవ్రంగా నిరసించారు. ఆనేక విద్యార్థులను విడుదల చేశారని తెలుస్తోంది.

మంత్రజలంకోసం ప్రజల త్రొక్కులాట

కలరా వ్యాధిగురించి అధికార్ల ఆందోళన

భువనేశ్వరి, జులై 29: బలసోర్ సమీప గ్రామం మాగోర్కపకు చెందిన ఒక ప్రముఖవాయకుడు వ్యాధులు పోగొట్టటానికి కొన్న మంత్రజలాన్ని తీసుకు వెళ్ళటానికి జనులు విశేషంగా గుమిగూడుతూ వున్నందున గత వారం బాలసోరీ జిల్లాలో కలరా వ్యాధిని అదుపులో పెట్టినట్లు ప్రకటించిన ఆరోగ్య శాఖాధికారులు తిరిగి ఆందోళన పడుతున్నారు.

ఈ జిల్లాలో కలరా వ్యాపించి వున్నందున ప్రజలు ఈ విధంగా గుమిగూడడం హానికరమని దానిని నిరోధించవలసిందని జిల్లా అధికారులు ఆ వాయకుని కోరారు. తాము ప్రజలను రమ్మని పిలవటం లేదని వారిని నిరోధించటానికి తమకు శక్తి లేదని వారు తెల్పారని తెలుస్తున్నది.

ఈ మంత్రజలం తీసుకోవటానికి ఒక్కొక్కసారి సుమారు 500 మందిదాకా గుమిగూడుతూ వున్నారు. నేర వ్యవహారాల కోడ్ క్రింద ఏ విధంగా ఈ గుంపులను అరికట్టాలో ఆలోచిస్తున్నామని జిల్లా మేజస్ట్రేటు తెల్పారు.

ఈ జిల్లాలో కలరా మొత్తం 55 గ్రామాలలో నెలకొంది.

అకాలీలలో ఐకమత్యానికి తారాసింగ్ ప్రయత్నం

చర్చలకు రమ్మని ఫతేసింగ్‌కు లేఖ

అమృత్‌సర్, జులై 30: అకాలీదళంలో ఐకమత్యం సాధించే పనికొరకు సంప్రదించేందుకు తమను కలుసుకోవలసిందిగా మాస్టర్ తారాసింగ్ సంత్ ఫతేసింగ్‌ను ఆహ్వానించారు.

ఈమధ్య అకాలీదళం కార్యవర్గం కొందరు ప్రముఖులను పంథ నుంచి బహిష్కరించటంతో, చీలికలు ఏర్పడి ఒకదానికి సంత్ ఫతేసింగ్ నాయకుడు కావటం తెలిసిన సంగతే.

మాస్టర్ తారాసింగ్ సంత్ ఫతేసింగ్‌కు వ్రాసిన జాబులో, శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ కార్యదర్శి శ్రీ లక్ష్మణసింగ్ జిల్లా సీ, ఇద్దరకు అకాలీదళం అధిష్ఠానవర్గంలో ఒకరుగా వుండిన జతేదార్ జీవన్‌సింగ్ డిప్రూ సింగల్ సీ, వారి విచ్ఛిన్న కార్యకలాపాలను పురస్కరించుకొనే, సంస్థ నుంచి బహిష్కరించినట్లు తెలియజేశారు.

ఈచర్య కారణంగా సంత్‌ఫతేసింగ్ నాయకత్వాన ఒకటి రెండుజిల్లాలలో అకాలీలదళానికి పోటీ సంస్థలు నెలకొల్పినట్లు తెలిసి తమకు చాలా బాధ కలిగిందనీ, ఇది క్రమశిక్షణాసిద్ధాంతానికి విరుద్ధమేకాక, వాటిని గుంటపెట్టి గంటవాయించుటమేనని, ఇందువల్ల అకాలీసంస్థ పూర్తిగా విచ్ఛిన్నమై పోతుందనీ మాస్టర్ తారాసింగ్ అభిప్రాయపడ్డారు.

అంగుబల్ల సంస్థలో తిరిగి ఐకమత్యాన్ని సాధించాలన్న వుద్దేశంతో ఈ ఉత్తరం తాము వ్రాస్తున్నారనీ, తాము ఉభయులూకలిసి కూర్చునిచర్చిస్తే పరిస్థితి చక్కబడగలదని తమ నమ్మకమనీ, ఆగస్టు 2, 3, 4 తేదీలలో ఎప్పుడైనా పరే తమకు అనుకూలంగా వుంటుందనీ మాస్టర్ తారాసింగ్ ఈ లేఖలో పేర్కొన్నారు.

అయితే ఫలానాచోట కలుసుకోండమని ఆయన తెలపలేదు. సంత్‌ఫతేసింగ్ ఆగస్టు 3 వ అమృత్‌సర్ జిల్లా పర్వారీ వద్ద బసచేసివుంది. కనుక ఆరోజుకు ఒకటి రెండురోజులు ఆటూ ఇటూ పీరుపురి సమావేశం జరగవచ్చునని అనుకొంటున్నారు.

గుంటూరులో గుర్తు తెలియని 2 శవాలు

గుంటూరు, జులై 30: గుంటూరు పట్టణంలో గతవారంలో అంతుబట్టని రెండు శవాలు కనిపించాయి. లాలపురం పోయే దోవలో శ్మశానంవద్ద 22 ఏండ్ల యువకుని శవం ఒక నెట్టుకు వ్రేలాడదీయబడి వున్నది. ఆ శవాన్ని ఆనవాలుపట్టిన వారెవ్వరూ లేరు. పోలీసులు స్వాధీనం చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

అగ్రహారం కోనేరులో ఒక బాలుని శవం నీళ్ళపై తేలుతున్నట్లు, ఆ బాలుని పలకా పుస్తకాలు కోనేరు మెట్ల మీద వున్నట్లు తెలుస్తున్నది. కోనేరులో నీటివద్దకు పోవడానికి వీలులేకుండా యినుపకంచె చుట్టూ మళ్ళీ తీగ వేయబడి వుంటున్నది. ఎవ్వరుకూడా కోనేరులోకి దిగటంలేదు. ఈ దుర్మరణం ఎలా జరిగిందో దురూహ్యంగా వుంది.

అమృత్‌సర్-హౌరా మెయిల్ ప్రమాదం

మృతుల సంఖ్య 71 కి పెరుగుదల

పాట్నా, జులై 28: జులై 21 వ తేదీనాడు జరిగిన అమృత్‌సర్-హౌరా మెయిల్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ లక్నో ఆర్. ఎం. ఎస్. సార్జంట్ శ్రీ గిరిజా శంకర్ దీక్షిత్ నేడు పుష్పగుం పాట్నా వైద్య కళాశాల ఆస్పత్రిలో మరణించటంతో ప్రమాదంలో మరణించినవారి సంఖ్య 71 కి పెరిగింది.

ఎగువసీలేరు ఆనకట్టను బలిమెలవద్దనే కట్టాలట

జైపూర్‌లో కాంగ్రెస్, కమ్యూనిస్టు, స్వతంత్ర పార్టీల సమష్టి బహిరంగసభ తీర్మానం

జైపూర్, జులై 29: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారు ఎగువసీలేరు ప్రాజెక్టు తాలూకు ప్రధానమైన ఆనకట్ట ఒరిస్సాలోని బలిమెలవద్దనే నిర్మించబడాలని నిన్న సాయంత్రం ఇక్కడ జరిగిన ఒక బహిరంగసభ కోరింది.

కాంగ్రెస్, కమ్యూనిస్టు స్వతంత్ర పార్టీలు సమష్టిగా ఏర్పరచిన ఈ బహిరంగసభ స్వతంత్రపార్టీ ప్రముఖుడు శ్రీ హరిహర మిశ్రా అధ్యక్షతన జరిగింది.

ఈ మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించిన తీర్మానంలో ఇంతా ఈ దిగువ విషయాలు ఉన్నాయి: ఈ ఆనకట్టను ఎక్కడ నిర్మించాలనే విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిపుణులు తయారుచేసిన సాంకేతిక నివేదికలను ఒరిస్సా ప్రభుత్వం వచ్చే నెల 20-వ తేదీన ప్రారంభమయే సమావేశంలో శాసనసభకు సమర్పించాలి. ఈ విషయమై వచ్చేనెల ప్రారంభంలో ప్లానింగ్ కమీషన్ సభ్యుడు శ్రీ సి. ఎం. త్రివేదీనీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కం. దేవరాజ్ అర్స్‌నీ కలుసుకొన్నప్పుడు ఎటువంటి నిర్ణయానికి రావడానికి ముఖ్యమంత్రి శ్రీ విజయానంద పట్నాయక్ సుముఖులైనవి.

గ్రామాల్లో సాంఘిక విద్యావ్యాప్తి

బ్లాకులో పదిగ్రంథాలయాలు కావాలని సూచన

న్యూఢిల్లీ, జూలై 28: గ్రామీణ ప్రాంతాలలో సాంఘిక విద్యావ్యాప్తికై అవసరమగు కనీస కార్యక్రమాలుగల ఒక పథకం రూపొందింపబడింది. జాతీయవిస్తరణమంత్రిత్వశాఖ వారేర్పాటుచేస్తున్న వార్షిక సమావేశానికి దీనిని సమర్పిస్తారు.

ఒక్కొక్క బ్లాకులో కనీసం పదిగ్రంథాలయాలు 15 వయోజన విద్యాకేంద్రాలు పురుషులకు మరోపది స్త్రీలకు వుండాలని యింగులో సూచనచేశారు.

వైద్యశాఖాశాలల్లో విద్యార్థులకు ప్రవేశం

420 మందికి స్థానం

గుంటూరు, జూలై 30: విశాఖపట్నం, గుంటూరు, కర్నూలు, తిరుపతి వైద్యకళాశాలల్లో ఈ విడాది మొత్తం 420 మంది విద్యార్థులను చేర్చుకొనుటకు నిర్ణయింపబడినదని తెలుస్తున్నది. మార్కులు 6శ శాతంకంటే తక్కువ వచ్చినవారికి ప్రవేశం దొరకలేదు.

పెడ్యూల్డు తరగతులకు, వెనుబడిన జాతులకు, స్త్రీలకు, బహుళార్థ సాధక శాలల విద్యార్థులకు నిర్ణీత శాతంప్రకారం సీట్లు కేటాయింపబడినవి. (స్వ. వి.)

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు జూన్ 30 తో అంతమైన ఆర్థిక సంవత్సరములో నికరలాభాలు తాలూకు రు. 25,86,788.88లతో కలుపుకొని నికర లాభము రు. 1,11,69,55.85 లు వచ్చింది.

ఈ మొత్తములో రు. 30,24,000 లు పన్నుకు పోబడి వాటాకు రు. 2-40 లు (నికరం రు. 1-68 లు) తాత్కాలిక డివిడెండు చెల్లించుటకు వినియోగించాలని డైరెక్టర్లు తీర్మానించారు.

ఆనంద నిలయములైన గృహాలలో గ్రామఫోన్‌లు



1962 జూలై నెలకు క్రొత్త రికార్డులు

"రేపటి తారలు"

హిందీ		
NAS 1001 —	తుమినే ముఝుకో ప్రేమ్ సిఖాయా	అంబర్‌కుమార్ & సుశీలా
	న జానే కిధర్ ఆజ్ మేరీ నావ్ చలిరే	అంబర్‌కుమార్
NAS 1002 —	నాచోనాచో ప్యారె మన్ తె మోరె	రాజేంద్ర
	పుజారీ మోరె మందిర్ మన్ అవ్	మీనా & రాజేంద్ర
NAS 1003 —	ఛల్ ఛల్ రె నవ్ జవాన్	సఫాలీరాణి & తోరన్‌కుమార్
	మైన్ బంకి ఛిడియా బంకె	
NAS 1004 —	అజ్ తెరకేవా	సుజాత
	అంఖియాన్ మిలాకె	రత్నశర్మ
తెలుగు		
N 96217 —	చల్ల గాలిలో	శ్రీ. రాణి & బి. గోపాలం
	టిజోహో టినవో చెలి	—పిఠాపురం
N 96218 —	లుమంబా గేయం	బి. బి. ఆచార్యశ్రీ
	పొట్టి శ్రీరాములు సంస్మరణ	బి. గోపాలం & బి. రేణుక

"HIS MASTER'S VOICE"

The Hallmark of Quality

అనుమతి పొందిన డీలర్లు:

లక్ష్మీ గణేశ్వర ట్రేడింగ్ కంపెనీ (రిజిస్టర్డు)	... ఛీమవరం	దుర్గా వెంకటరమణయ్య	... శ్రీకాకుళం
		డి. శ్రీరాములు	... విజయనగరం
విజయ & కో	... గుంటూరు	వైజాగ్ ఎంపోరియం	... విశాఖపట్నం
విజయ స్టోర్సు	... గుంటూరు	కేడియో హోమ్	... విశాఖపట్నం
గిరి & కంపెనీ	... కాకినాడ	ఆఫ్రికన్ షాప్ & మెడికల్ స్టోర్సు	... విజయవాడ-1
ది మాడరన్ మ్యూజికల్ & మెడికల్ స్టోర్సు	... పార్వతీపురం	ఆఫ్రికన్ షాప్ & మెడికల్ స్టోర్సు	... ప్రకాశంరోడ్, గవర్నరుపేట, విజయవాడ-2.
కే. వి. రావు & సన్సు	... రాజమండ్రి		

1925 1950 1962

రోజులు మారిపోయాయి

1925 లో ప్రొఫెసర్ రమునాథ్ రోండో కర్వే కుటుంబ నియంత్రణావశ్యకతను గురించి ప్రచారం చేశారు.

అప్పుడాయన విల్సన్ కళాశాలలో గణిత శాస్త్రములో ప్రొఫెసరుగా పనిచేస్తూ వుండేవారు. ఆయన అభిప్రాయాలను అనేకమంది తీవ్రంగా విమర్శించారు: కళాశాల అధికారులు ఆయనను సంతాన నిరోధానికి అనుకూలముగా ప్రచారం చేయరాదని నిషేధించారు. దాని ఫలితముగా ఆయన తన పదవికి రాజీనామా ఇవ్వవలసి వచ్చింది.

1950 నుండి 1962 వరకూ కుటుంబ నియంత్రణముపై ప్రణాళికా ప్రాయాన్ని సుమారు 27 పర్యాయములు సేకరించారు. దీనినిబట్టి కుటుంబ నియంత్రణముపై సాంఘికముగాకాని, మత విషయముగా కాని సంఘటిత వ్యతిరేక భావం లేదనీ, 35 సంవత్సరాలకు మించిన వయస్సుకల స్త్రీలలో నూటికి 70 మంది కుటుంబ నియంత్రణానికి సుముఖులుగా వున్నారనీ తేలింది.

ఆరోగ్యానికీ ఆనందానికీ

కుటుంబ నియంత్రణం

మీకు సమీపములో వున్న ప్రభుత్వ పరిగణన పొందిన కుటుంబ నియంత్రణ కేంద్రానికి వెళ్ళి సలహా పొందండి.

DA 62/30

ఉచితము

75 శ్రీ కెట్ స్టార్డ్ కార్టూన్ బొమ్మలపూర్తి పేరిస్‌కు బదులుగా ఒకచక్కని అల్బం ఫ్రీ.

ఎ. వి. ఫ్రూటీ ఆనందకరమైనవి, శుభ్రకరమైనవి విమ్మకొనుటకు

6 రుచులలోగలవు

● పైనాపిల్
● ఆరెంజ్
● చెర్రీ
● చాకో
● పల్స
● లెమన్

అందరికీ అవసరమైన ఎందు

A.1. Fruittee 'ఎ' ఒకటి ఫ్రూటీ ని ఎరుకు చూడండి

A.1. Fruittee 'ఎ' ఒకటి ఫ్రూటీ లోనే

మా అభిమాన క్రికెట్ ప్లేయర్స్ కార్టూన్ బొమ్మలు వున్నవి.

కలకత్తా కనఫెక్షనరీ వర్క్సు బొంబాయి-18

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor: Sambhu Prasad. Phone: Madras 22244 & 21747 Hyderabad: 5703.